TGTEL/25/A0880

# నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY
మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు
– ఎడిటర్ డెస్క్ – 94906 17666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 168 | శనివారం, మే 23, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

## తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి బ్యాంకులు
# భాగస్వాములు కావాలి

**హైదరాబాద్, మే 22:** తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 'తెలంగాణలో క్రెడిట్-డిపాజిట్ (జణ) నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ



నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్థక ఆస్తులు (మొండి బకాయిలు) 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునీకీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి.

## వారికి రిజర్వేషన్లు అవసరమా
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** రిజర్వేషన్ల అంశంపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉన్న పిల్లలకు వీటి అవసరం ఏంటని ప్రశ్నించింది. ఈ మేరకు జస్టిస్ బి.వి. నాగారత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. వెనకబడిన తరగతుల్లోని సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన వర్గాలకు (క్రీమీలేయర్) రిజర్వేషన్ ప్రయోజ నాలకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.

## స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుకు కేంద్రం
# గ్రీన్‌సిగ్నల్

**న్యూ ఢిల్లీ :** పాకిస్థాన్, బంగ్లాదేశ్‌తో ఉన్న 6,000 కిలోమీ టర్ల సరిహద్దును పటిష్టంగా మార్చడానికి కేం ద్రం నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతాల జనా భా స్వరూపాన్ని మార్చే కుట్రలకు చెక్ పెట్టే విధంగా వచ్చే ఏడాదిలో 'స్మార్ట్ బోర్డర్' ప్రాజె క్టును ప్రారంభించనుంది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఈ విష యాన్ని వెల్లడించారు. దిల్లీలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) నిర్వహించిన వార్షిక రుస్తమ్జీ మెమోరియల్ సమావేశానికి హాజరయ్యారు. సరిహద్దు చొరబాట్లపై జీరో టాలరెన్స్ విధానా న్ని ప్రకటిస్తూ, ప్రతి అక్రమ వలసదారుడిని వెనక్కి పంపడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసు కుంది."బీఎస్ఎఫ్ ఏర్పడిన 60వ సంవత్స రంలో మేము ఈ స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాం. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను అభేద్యంగా మారుస్తా



మని బీఎస్ఎఫ్ దళాలకు నేను హామీ ఇస్తున్నాను. వచ్చే ఏడాదిలోగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి 'బలమైన భద్రతా గ్రిడ్'ను ఏర్పాటు చేయాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. స్మార్ట్ సరిహద్దుకు సాంకేతికత, డ్రోన్లు, రాడార్లు, స్మార్ట్ కెమెరాలు సహాయపడతాయి. ఒక సమస్యను నియంత్రించడం భద్రత కాదు. దానిని మూలాల నుంచి నిర్మూలించడమే నిజమైన విధానం. బీఎస్ఎఫ్ ఇప్పుడు చొరబాటుకు వ్యతిరేకంగా అదే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి."

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే
# ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

**హైదరాబాద్, మే 22:**



బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమె రికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించా రు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ధి పొందాలని ప్లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని చేశారు. ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# తెలంగాణ విద్య కమిషన్
## చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా

**హైదరాబాద్, మే 22:** తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతల్లో నియమించింది. అయితే, తన పదవికి నాలుగు నెలల ముందుగానే రాజీనామా లేఖను ప్రభుత్వానికి సమర్పించడం రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ విద్యా రంగంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన అనంతరం ఆకునూరి మురళి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యా సంస్కరణల నివేదిక పూర్తి కావడంతో తన బాధ్యత ముగిసిందని పేర్కొంటూ, తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జూ) కి సమర్పించారు. ఇంకా నాలుగు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ.. తన రాజీనామా విషయమై సీఎం కార్యదర్శికి కూడా ముందస్తు సమాచారం పంపారు. వివాదాస్పద సిఫార్సులు.. ఉపాధ్యాయుల నిరసనలుఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కొన్ని సిఫార్సులు తీవ్ర



వివాదానికి దారితీశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి 'హేతుబద్ధీకరించాలని' కమిషన్ చేసిన వ్యాఖ్యలపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమన్నాయి. దీనికి తోడు ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి, ఇంటర్ విద్యను కూడా పాఠశాల విద్యలోనే విలీనం చేయాలనే ఆలోచనలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ సిఫార్సులపై ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. ఏసీ రూమ్‌లలో కూర్చుని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియకుండా ఇలాంటి నివేదికలు ఇచ్చారంటూ ప్రతిపక్ష నేతలు కమిషన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తీవ్ర ఒత్తిడి కారణమా? ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి ధీటుగా మార్చాలనే పట్టుదలతో ఉండే ఆకునూరి మురళి.. గతంలో ఏపీ విద్యాశాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. అయితే తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సుల చుట్టూ ముసిరిన రాజకీయ జగడం, ఉపాధ్యాయ లోకం నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత, అంతర్గత ఒత్తిళ్ల వల్లే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు సచివాలయ వర్గాల ద్వారా తెలుస్తోంది. విద్యా సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన తొలి విద్యా కమిషన్ చైర్మనే ఇలా అర్థాంతరంగా తప్పుకోవడంతో, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలు, నూతన విద్యా చట్టాల రూపకల్పన ఏ మలుపు తిరుగుతు ందనేది ఆసక్తికరంగా మారింది.

## సచివాలయం వద్ద ఉద్రిక్తత..
# కవిత అరెస్ట్




**హైదరాబాద్, మే 22:** తెలంగాణలో వరి ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని ఆరోపిస్తూ తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సచివాలయం వద్ద ఆందోళనకు దిగారు. సచివాలయం ఎదు రుగా ఉన్న రోడ్డుపై వరి ధాన్యాన్ని పోసి ఆమె నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను చాలా చిన్నచూపు చూస్తోందని, అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆమె ఈ సందర్భంగా మండిపడ్డారు. తెలంగాణ రైతులు పడుతున్న బాధలు ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలనే ఉద్దేశంతోనే తాము సచివాలయం ఎదుట ధర్నాకు దిగినట్లు కవిత స్పష్టం చేశారుగడిచిన రెండున్నరేళ్ల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖపై ఒక్కసారి కూడా సమీక్షా సమావేశం నిర్వహించలేదని కవిత ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో కల్లాల్లోనే ఉండిపోయిన వరి ధాన్యంతో పాటు జొన్నలను కూడా ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రైతుల నుంచి ప్రతి గింజా కొనేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## మండిపోతున్న తెలుగు రాష్ట్రాలు
# 47 డిగ్రీలకు చేరిన ఎండలు

**హైదరాబాద్, మే 22:** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటలకే సూర్యుడు నిప్పుల కొలిమిలా మారుతుండటంతో జనాలు బయటకు రావడానికి భయపడుతున్నారు. గత రెండు రోజులుగా ఎండ తీవ్రత ఊహించని స్థాయికి చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా 47 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదవ్వడం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. రాబోయే ఒకటి రెండు రోజులు కూడా పరిస్థితి ఇలాగే ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా భద్రాచలంలో రికార్డు స్థాయిలో 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ భారీ ఎండల కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు ఖమ్మం, నల్గొండ జిల్లాలకు వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. మిగిలిన కొన్ని జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' ప్రకటించారు. ఒక్కరోజులోనే ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. అయితే, త్వరలోనే రాబోయే రుతుపవనాల వల్ల వాతావరణం చల్లబడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఏపీలో పగటి ఉష్ణోగ్రతలు 44 నుండి 47 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఈ సీజన్‌లోనే అత్యధిక వేడి నమోదైనట్లు తెలుస్తోంది. తీవ్రమైన వడగాల్పులు వీచే



అవకాశం ఉండటంతో ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' ఇచ్చారు. కొన్ని చోట్ల రాత్రి వేళల్లో కురిసిన వర్షాలు కాస్త ఉపశమనం కలిగించినప్పటికీ, పగటిపూట మాత్రం ఎండలు మండిపోతున్నాయి. ఈ తీవ్రమైన ఎండల నేపథ్యంలో వాతావరణ శాఖ ప్రజలకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేసింది. మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరించింది. ముఖ్య ంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు చాలా జాగ్రత్తగా ఉండాలి. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి రోజు మొత్తంలో ఓఆర్ఎస్ నీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం
## ప్రాణాలు కోల్పోతున్న రైతులు



**హైదరాబాద్, మే 22:** తెలంగాణలో ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫ లమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆ ర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియా తో మాట్లాడుతూ.. ధాన్యం సేకరణపై సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గన్నీ బ్యాగులు దొరకడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అబద్ధాలతో సీఎం రేవంత్ పాలనను నెట్టుకొస్తున్నారని అన్నారు. మంచిర్యాల జిల్లాలో నలుగురు రైతులు చనిపోయారని.. కానీ ఒక్కరైతు కూడా చనిపోలేదని మంత్రులు మాట్లాడటం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 35శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని మాజీ మంత్రి విమర్శించారు. రైతులే కాదు.. కాంగ్రెస్ కార్యకర్తలూ ధర్నా చేస్తున్నారని తెలిపారు. (గురువారం) సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో కూడా రైతులు ధర్నా చేశారని అన్నారు. సంక్షోభాన్ని గుర్తించకుండా సీఎం అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ విషయంలోనూ ప్రణాళిక లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

## మృతుడి కుటుంబాని పరామర్శ ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి



**నమస్తే భారత్ :-**మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లూనావత్ తండాకు చెందిన లకావత్ లచ్య నాయక్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.లచ్య నాయక్ పార్థివ దేహానికి పూల మాల.వేసి.నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.లచ్య నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.యుగంధర్ రెడ్డి వెంట సర్పంచ్ లూనావత్ సోనియా వెంకన్న, నాయకులు, కార్యకర్తలు,తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన కల్పించిన డిప్యూటీ

### డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

**నమస్తే భారత్ :-**మరిపెడ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ ఆడిటోరియంలో 15–18 సంవత్సరాల వయస్సు గల కౌమార బాలికల కోసం ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో మొత్తం 55 మంది బాలికలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో రక్తహీనత (ఎనీమియా) ఉన్నట్లు గుర్తించిన బాలికలకు ఉచితంగా ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తొర్రూర్ డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌమార దశలో ఉన్న బాలికల్లో రక్తహీనత సమస్య ఎక్కువగా కనిపిస్తుందని, దీని నివారణకు ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా వాడుతూ, తగిన పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. దీనితో పాటు, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ హైగినే ) పట్ల ప్రత్యేక శ్రద్ధ



వహించాలని అధికారులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా రుతుస్రావం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, శుభ్రమైన శానిటరీ ప్యాడ్స్ వాడకం వంటి అలవాట్లు ఆరోగ్యానికి ఎంతో అవసరమని వివరించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్వైజర్ లక్ష్మి కుమారి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు సరిత, సౌజన్య.ఏఎన్ఎమ్‌లు నర్స బాయి, ఝాన్సీ, అశ్విని, శ్రీదేవి, మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛత- పరిశుభ్రత పై ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్



**నమస్తే భరత్ , రాజేంద్రనగర్, మే 22,** స్వచ్ఛత పరిశుభ్రత పై అందరం భాగస్వాములం కావాలని నరుకుడ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో శుక్రవారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో పురాతన దేవాలయాల వద్ద స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. దేవాలయాల వద్ద పరిశుభ్రత వాతావరణం కల్పించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అమరలింగం, టూరిజం శాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, ఎంపీ ఓ, ఎంఈఓ, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న డాక్టర్ ఏషాబోయిన స్వామి



**నమస్తే భారత్ :-**మరిపెడ మహబూబాబాద్ మరిపెడ మండలం బురహన్ పురం గ్రామంలో శుక్రవారం రోజున గ్రామపంచాయతీ ఆవరణంలో డాక్టర్ ఏషా బోయిన స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ డాక్టర్స్ సూచించిన సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించాలని వారు ప్రజలకు సూచించారు ఎండ తీవ్రతకు సంబంధించిన సూచనలు వారు తెలియజేశారు ఉదయం 6 గంటల నుండి 10 గంటల లోపు మాత్రమే వ్యక్తిగత పనులు చూసుకోవాలి సాయంత్రం నాలుగు గంటల తర్వాత మాత్రమే బయటికి వెళ్లాలని డాక్టర్ స్వామి అన్నారు ముఖ్యంగా విద్యార్థులు వడగాలులకు మండుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు విద్యార్థులను బయటకు వెళ్లకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వారు మాట్లాడుతూ అన్నారు టి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘ నాయకులు గ్రామాల్లో చలివేంద్రాలు నిమ్మరసం మజ్జిగ ప్యాకెట్స్ ఉచితంగా పంపిణీ చేయాలని అలాంటి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద బోయిన వీరబాబుకు తెలియజేశారు అనంతరం గ్రామ ప్రజలకు బీపీ జ్వరం వడదెబ్బ సంబంధించిన మెడిసిన్స్ మరియు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ప్రజలకు అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్‌కే లలిత సరళ వెంకటరమణ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


### పంటల అధిక దిగుబడుల కోసం వర్మీ కంపోస్ట్ ఎరువులను వాడాలి డిపిఓ సురేష్ మోహన్



**నమస్తే భరత్, రాజేంద్రనగర్, మే 22,** రైతులు పంటల అధిక దిగుబడుల కోసం వర్మీ కంపోస్ట్ ఎరువులను వాడాలని డిపిఓ సురేష్ మోహన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని కవ్వగూడ గ్రామంలో శుక్రవారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ లో తయారుచేసిన వర్మి కంపోస్టు స్టాళ్లను డిపిఓ సురేష్ మోహన్, సీఈఓ కృష్ణారెడ్డి, డీఎల్ పి ఓ సతీష్ రెడ్డి, ఎంపీ ఓ రమేష్ స్టాళ్లను ప్రారంభించి వాటి ఉపయోగాలను రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా డిపిఓ సురేష్ మోహన్ మాట్లాడుతూ రైతులు వర్మి కంపోస్ట్ ఎరువుల వాడకంతో అధిక దిగుబడులు వస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వజ్రలింగం పాల్గొన్నారు.


## వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి సర్పంచ్ దాసరి రమేష్

**ఖానాపురం మే22(నమస్తే భారత్) :** రాష్ట్రంలో ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ పిలుపునిచ్చారు. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయని, ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎవరూ అవసరం లేకుండా బయటకు రావద్దని సూచించారు. ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. నీరు ఎక్కువగా తాగాలి. దాహం వేయకపోయినా ప్రతి గంటకు ఒక గ్లాసు మంచినీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తాగాలి. ఎండ సమయంలో బయటకు వెళ్లొద్దు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగడం మానుకోవాలి. తప్పనిసరి అయితే గొడుగు, టోపీ, తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలి. లక్షణాలు గుర్తించాలి : తీవ్రమైన తలనొప్పి, వాంతులు, కళ్లు తిరగడం, చర్మం పొడిబారడం వడదెబ్బ లక్షణాలు. ఇలాంటివి కనిపిస్తే వెంటనే నీడకు చేర్చి, శరీరంపై తడి గుడ్డ వేసి, దగ్గరలోని ప్రాథమిక అరోగ్య కేంద్రానికి తరలించాలి.పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ



వహించాలి. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఎండలోకి వెళ్లకుండా చూసుకోవాలి. ఆల్కహాల్, కాఫీ మానేయాలి, ఇవి శరీరంలో నీటిని తగ్గిస్తాయి.గ్రామంలో ఎవరికైనా అస్వస్థతగా అనిపిస్తే వెంటనే పంచాయతీ కార్యాలయానికి గానీ మా పాలకవర్గం సభ్యులకు లేదా వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సర్పంచ్ దాసరి రమేష్ కోరారు. ఒక్కరి ప్రాణం పోయినా అది గ్రామానికే నష్టం. అందరూ జాగ్రత్తగా ఉండండి" అని సర్పంచ్ దాసరి రమేష్ విజ్ఞప్తి చేశారు.

### దళితుల హక్కులు, సామాజిక సమానత్వం విద్యా అభివృద్ధి కై పోరాడిన మహనీయుడు మాదరి భాగ్యరెడ్డి వర్మ దళిత నాయకులు మరాఠీ రవీందర్



**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 22,** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు భాగ్యరెడ్డి వర్మ అని దళిత నాయకులు మరాటి రవీందర్ అన్నారు. హైదరాబాదులోని భాగ్యరెడ్డి వర్మ 138 జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కులమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మరాఠీ రవీందర్ మాట్లాడుతూ 1888లో హైదరాబాద్ లో జన్మించిన భాగ్యరెడ్డి వర్మ చిన్ననాటి నుంచే సామాజిక అస మానతలను గమనించి వాటి నిర్మూలన కోసం ఉద్యమించారని . దళిత బాలికలకు విద్య అంది ంచేందుకు పాఠశాలలు స్థాపించి, సమాజంలో చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించా రన్నారు .అంటరానితనం, మూఢనమ్మకాల వ్యతిరేకంగా పోరాడుతూ సమానహక్కుల కోసం ఆయన బలమైన స్వరంగా నిలిచారని . "ఆది హిందూ" ఉద్యమం ద్వారా అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని కల్పించేందుకు కృషి చేశారని తెలిపారు . సమాజంలో ప్రతి మనిషికి సమాన గౌరవం లభించాలనే ఆశయంతో అనేక సంస్క రణ కార్యక్రమాలు చేపట్టారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ప్రజలు, మేధావులు ఆయనను గొప్ప సంస్కర్త గా కొనియాడుతున్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు.

## నవజాత శిశువుకు ప్రాణం పోసిన 108 సిబ్బంది



- **ధన్వాడ108 అంబులెన్స్ లో ప్రసవించిన మహిళ**
- **సిపిఆర్ టెక్నిక్ సహాయంతో పసిపాప ప్రాణాన్ని రక్షించారు**
- **మాతా శిశు అంబులెన్స్‌లో వెంటిలేటర్ సహాయంతో మహబూబ్నగర్ కు జిల్లా ఆసుపత్రికి తరలింపు**
- **108 సిబ్బందిని అభినందించిన జిల్లా మేనేజర్ సునీల్ కుమార్**

**నమస్తే భరత్ , 22/5/2026/ నారాయణపేట జిల్లా:** ధన్వాడ మండల కేంద్రంలోని జయశ్రీ తన రెండో కాన్పు నిమిత్తం దగ్గరలో ఉన్న ధన్వాడ ప్రభుత్వాసుపత్రికి చేరుకుంది, అక్కడ వైద్యులు పరీక్షించి తనకు నెలలు నిండకముందే నొప్పులు ఎక్కువ కావడంతో హుటా హుటిన , దగ్గరలో ఉన్న నారాయణపేట జిల్లా ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో రిఫర్ చేశారు, సమాచారం అందుకున్న సిబ్బంది తక్షణమే ధన్వాడ ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని, నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్న మార్గమధ్యలో చిన్న చట్టం దగ్గర మహిళా అంబులెన్స్ లోనే మగ బిడ్డకు జన్మనిచ్చింది, అప్పుడే పుట్టిన మగ శిశువు పుట్టగానే ఏడవకపోవడం కదలికలు లేకపోవడం గమనించిన ఈఎంటి భరత్ వెంటనే సిపిఆర్ టెక్నిక్స్ సాయంతో ప్రథమ చికిత్స చేస్తూ ఊపిరి పోశాడు, వెంటనే తల్లి బిడ్డను నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు, అక్కడ డాక్టర్ మహేందర్ గారు పరీక్షించి, శిశు పుట్టగానే ఏడవకపోవడం మరియు బరువు తక్కువగా ఉండడం మరియు అత్యవసరం వైద్యం నిమిత్తం కొరకు, నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో ఉండే ఉచిత మాత శిశు 108అంబులెన్స్ లో వెంటిలేటర్ సహాయంతో మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం పంపించారు, ఈ సందర్భంగా అత్యవసర సమయంలో ఆపద్బాంధవులుగా, అపర సంజీవని లాగా సేవలు చేస్తున్న 108 సిబ్బందిని, ఈఎంటి భరత్ పైలట్ వెంకటేష్ లను జిల్లా ఆస్పత్రి వైద్యులు మరియు పేషెంట్ బంధువులు అభినందించారు.

### జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలి జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారుల ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రజా పాలన విజయవంతం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందాలి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం ఘనంగా నిర్వహణ

**నమస్తే భారత్** భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో చేపట్టిన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్‌లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు, ప్రజా సమస్యల పరిష్కార చర్యలపై సమగ్రంగా వివరించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభ దశలో జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ వారోత్సవాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృత స్థాయిలో చేపట్టినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీల స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నాయని అన్నారు . అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా పని చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమన్నారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు .ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూలి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిరంతర పర్యవేక్షణతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూలి తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అయితే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూలి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 65 డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గిరిజన జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖల భాగస్వామ్యం అవసరమని, శాఖల సమన్వయంతోనే ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. అనంతరం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల ప్రకారం జనగణనను పక్కాగా పూర్తి చేయాలి

- **తప్పులకు తావులేకుండా వంద శాతం సర్వే జరగాలి**
- **ఎన్యుమరేటర్లు,సూపర్‌వైజర్ల సమీక్షా సమావేశంలో టేకులపల్లి తహసిల్దార్ ఎల్.వీరభద్రం**

**నమస్తేభారత్:**టేకులపల్లి, మే 22 మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన'జనగణన–2027'ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా, పూర్తి పారదర్శకంగా,నిబంధనల ప్రకారం పక్కాగా పూర్తి చేయాలని టేకులపల్లి తహసిల్దార్ మరియు చార్జ్ ఆఫీసర్ ఎల్.వీరభద్రం స్పష్టం చేశారు.శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జనగణన సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లతో ఆయన ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.గత రెండు వారాలుగా క్షేత్రస్థాయిలో సాగుతున్న సర్వే సరళిని ఆయన నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బందికి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక, ఇతర సమస్యలను అడిగి తెలుసుకుని,వాటికి తగిన పరిష్కార మార్గాలను సూచించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ఎల్.వీరభద్రం మాట్లాడుతూ సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఎన్యుమరేటర్ తమకు కేటాయించిన ప్రతి ఇల్లూ తప్పనిసరిగా సందర్శించాలి.ఎక్కడా కూర్చొని ఊహాజనిత వివరాలు నమోదు చేయకూడదు.ప్రభుత్వం నిర్దేశించిన 34 ప్రశ్నలకు కుటుంబ సభ్యుల నుంచి నేరుగా సమాధానాలు సేకరించి,నిజమైన వివరాలను మాత్రమే మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి.డేటా నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదు. ప్రతిరోజు సాయంత్రం 4:00 గంటలకల్లా ఆ రోజు పూర్తి చేసిన సర్వే నివేదికను (రిపోర్టు) తప్పనిసరిగా తహసిల్దార్ కార్యాలయానికి సమర్పించాలి.ప్రస్తుతం మండలంలో ఎండ తీవ్రత, ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున క్షేత్రస్థాయి సిబ్బంది తగిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని తహసిల్దార్ హితవు పలికారు.సర్వే సమయంలో ఎండదెబ్బ తగలకుండా గొడుగులు వాడాలని, వెంట తగినంత తాగునీరు ఉంచుకోవాలని సూచించారు."సిబ్బంది అంతా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే,ఎలాంటి అలసత్వం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేసి మండలంలో జనగణన కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలి.విధుల్లో పారదర్శకత పాటిస్తూ టేకులపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలి."



## పాఠశాల గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి:జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు వినతి



**నమస్తేభారత్:**టేకులపల్లి, మే 22 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబుని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలోని బోడు,పోలారం, కొమరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ వారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...ప్రస్తుతం ఆయా ప్రభుత్వ పాఠశాలల్లోని గ్రంథాలయాల్లో పుస్తకాల కొరత తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి, సాధారణ జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి అవసరమైన పుస్తకాలు,దినపత్రికలు,మ్యాగజైన్లు అందుబాటులో లేవని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించి అవసరమైన పుస్తకాలను మంజూరు చేసి,గ్రామీణ విద్యార్థులకు అండగా నిలవాలని వారు కోరారు.యువజన కాంగ్రెస్ నాయకుల వినతిపై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు సానుకూలంగా స్పందించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,త్వరలోనే ఆయా పాఠశాలల గ్రంథాలయాలకు అవసరమైన పుస్తకాలను సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గం జనరల్ సెక్రటరీ దారావత్ చంద్ర శేఖర్, టేకులపల్లి మండల ఉపాధ్యక్షులు చిలివేరు చంద్ర శేఖర్,కొప్పురాయి గ్రామ సర్పంచ్ చింత కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు నేలమట్టం

**వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 22,** శంషాబాద్ పురపాలక పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని శుక్రవారం ప్రభుత్వ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలను మండల రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీలో సర్వేనెంబర్ 626/1 లో 5 ఎకరాల ప్రభుత్వ భూములు వెలసిన నిర్మాణాలను ఈరోజు తెల్లవారుజామున రెవెన్యూ అధికారులు బుల్డోజర్లు జెసిబిలతో తొలగించారు. ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉన్న కోట్ల విలువ చేసే 5 ఎకరాల ప్రభుత్వములో కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం జరిగిందని దీనిపై సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాలను బుల్డోజర్లు జెసిబిల సాయంతో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు



మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఎవరు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు.

శనివారం, మే 23, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## కేసముద్రంలో ఘనంగా ప్రారంభమైన అక్షయ డిజిటల్ స్టూడియో ముఖ్యఅతిథులుగా హాజరైన అల్లం నాగేశ్వర్ రావు, చిలువేరు సమ్మయ్య గౌడ్ యువత స్వయం ఉపాధితో ముందుకు రావాలని పిలుపునిచ్చిన నాయకులు




**నమస్తే భారత్ :-**కేసముద్రం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్.ఆర్ స్కూల్ గర్ల్స్ ప్రకాష్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ డిజిటల్ స్టూడియో. ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కౌన్సిలర్ వీరేష్ కలిసి స్టూడియోను ప్రారంభించారు. పూజా కార్యక్రమాల నడుమ జరిగిన ఈ వేడుకకు స్థానిక ప్రజలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగంలో అడుగులు వేయడం సమాజానికి మంచి సంకేతమని అన్నారు. ఆధునిక సాంకేతికతతో ప్రజలకు నాణ్యమైన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన అక్షయ డిజిటల్ స్టూడియో భవిష్యత్తులో మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడం అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే స్టూడియో యజమానికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. స్థానిక ప్రజలు ఈ స్టూడియో సేవలను వినియోగించుకొని యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య, తీగల వెంకటేశ్వర్లు, స్థానిక క్రిష్టియన్ పాస్టర్లు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు, యువకులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎబోలా సెంటర్‌ను తగులబెట్టిన ఆందోళనకారులు.. రోగి మృతదేహం ఇవ్వనందుకు దారుణం




ఎబోలా విజృంభణతో అల్లాడుతున్న ఆఫ్రికా దేశమైన కాంగోలో హింసాత్మక ఘటన జరిగింది. ఎబోలాతో మరణించిన రోగి మృతదేహం అప్పగించకపోవడంతో కొంతమంది ఆందోళనకారులు ఏకంగా ఎబోలా సెంటర్‌ను తగులబెట్టారు. ఈ ఘటన గురువారం డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ ద కాంగోలోని ఇటురి ప్రావిన్స్ పరిధిలోని రాంపారాలో జరిగింది. అంతర్జాతీయ మీడియా కథనం ప్రకారం.. ఇక్కడ ఒక ఎబోలా చికిత్సా కేంద్రం నిర్వహిస్తున్నారు. ఒక వ్యక్తి ఇక్కడి కేంద్రంలో అనారోగ్యంతో మరణించాడు. అతడి మృతదేహాన్ని అప్పగించాలని అతడి బంధువులు, స్థానికులు కలిసి ఎబోలా సెంటర్‌కు చేరుకున్నారు. అతడి మృతదేహాన్ని అప్పగించాలని కోరారు. కానీ, దీనికి అక్కడి వైద్యాధికారులు నిరాకరించారు. అంత్యక్రియలు నిర్వహించే క్రమంలో ఎబోలా మరింత వ్యాప్తి చెందే అవకాశం ఉందని అధికారులు భావించారు. మృతదేహాన్ని తాకడం వల్ల మరింత మందికి ఎబోలా వ్యాపించే అవకాశం ఉంది. దీంతో అధికారులు రోగి మృతదేహాన్ని అప్పగించలేదు. దీనికి ఆగ్రహించిన స్థానికులు, బంధువులు వైద్యాధికారులతో ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో అక్కడి ఎబోలా సెంటర్‌లోని టెంట్‌ను ధ్వంసం చేశారు. మంటపెట్టారు. వైద్య సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ సమయంలో అక్కడ చికిత్స పొందుతున్న రోగుల్ని మరోచోటుకు సురక్షితంగా తరలించారు. ఒక సిబ్బందికి మాత్రం గాయాలయ్యాయి. ఈ ఘర్షణ అనంతరం ఇక్కడ భారీ భద్రతను మోహరించారు. ఎబోలాతో మరణించిన వారికి ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ఎబోలా మళ్లీ వ్యాపించకుండా, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎబోలా ఇంకా వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## ఆత్మహత్యకు ముందు బ్యూటీ పార్లర్‌లో త్విషా.. కేసులో కొత్త మలుపు



**భోపాల్:** మధ్యప్రదేశ్‌కు చెందిన మోడల్ త్విషా శర్మ మరణం కేసులో కొత్త సంగతి తెలిసింది. ఆత్మహత్యకు కొన్ని గంటల ముందు ఆమె ఒక బ్యూటీ పార్లర్‌కు వెళ్లింది. హెడ్ మసాజ్ చేయించుకున్నది. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా ఇది వెలుగులోకి వచ్చింది. మోడల్, నటి అయిన 33 ఏళ్ల త్విషా శర్మకు భోపాల్‌కు చెందిన న్యాయవాది సమర్థ్ సింగ్‌తో ఆరు నెలల కిందట పెళ్లి జరిగింది. మే 12న 'ఎక్స్‌ప్రెషన్ బ్యూటీ పార్లర్'కు ఆమె వెళ్ళింది. అక్కడ సుమారు మూడు గంటల పాటు ఉన్నది. సెలూన్‌లో విశ్రాంతి తీసుకుంటూ, తలకు మసాజ్ చేయించుకున్నట్లు సీసీటీవీలో కనిపించింది. కాగా, ఆ తర్వాత భోపాల్‌లోని కటారా హిల్స్ ప్రాంతంలో ఉన్న అత్తవారింటికి త్విషా తిరిగి వచ్చింది. అనంతరం ఇంట్లో జిమ్నాస్టిక్ తాడుకు వేలాడుతూ కనిపించింది. ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోస్ట్‌మార్టం నివేదిక పేర్కొంది. అయితే త్విషా శరీరంపై అనేక గాయాల గుర్తులున్నట్లు ఆమె కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదనపు కట్నం కోసం త్విషాను వేధించి మానసికంగా హింసించారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. త్విషా మృతదేహానికి రెండోసారి పోస్ట్‌మార్టం నిర్వహించాలని డిమాండ్ చేశారు. మరోవైపు మధ్యప్రదేశ్ హైకోర్టు శుక్రవారం దీనికి అనుమతించింది. ఢిల్లీలోని ఎయిమ్స్ బృందం రీ పోస్ట్‌మార్టం చేయాలని ఆదేశించింది. అయితే పది రోజులుగా పరారీలో ఉన్న త్విషా భర్త సమర్థ్ తన బెయిల్ దరఖాస్తు ఉపసంహరించుకుని కోర్టులో శుక్రవారం లొంగిపోయాడు.

## మోటోరోలా నుంచి మోటో జీ37, మోటో జీ37 పవర్ ఫోన్లు విడుదల.. ధర, ఫీచర్ల వివరాలివి




మోటోరోలా సంస్థ నుంచి జీసిరీస్ ఫోన్లు మంచి సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ నుంచి మోటో జీ37, మోటో జీ37 పవర్ అనే రెండు స్మార్ట్‌ఫోన్లు విడుదలయ్యాయి. గత మంగళవారం విడుదలైన ఈ ఫోన్లు ఈ నెల 25 నుంచి ఫ్లిప్‌కార్ట్, మోటోరోలా వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంటాయి. పవర్‌ఫుల్ బ్యాటరీ, మంచి కెమెరా వంటి ఫీచర్లతో ఎంట్రీ లెవల్‌లోనే, తక్కువ ధరలో ఈ ఫోన్లు అందుబాటులో ఉంటాయి. ఈ ఫోన్లలోని ఫీచర్లు, ధరల వివరాలివి.

**మోటో జీ37**

6.6 అంగుళాల హెచ్‌డీం ఎల్‌సీడీ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, మీడియాటెక్ డైమెన్సిటీ 6400 ఎస్ఓసీ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 16 ఓఎస్, 1050 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 4జీబీ౦64జీబీ, 50 ఎంపీ మెయిన్ కెమెరా, 8ఎంపీ సెల్ఫీ కెమెరా, సైడ్ మౌంటెడ్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్, 5,200 ఎంఏహెచ్ బ్యాటరీ, 20 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, 6 వాట్స్ వైర్డ్ రివర్స్ ఫాస్ట్ చార్జింగ్, 191 గ్రాముల బరువు, ఐపీ 64 రేటింగ్, పాంటోన్ క్యాప్రి, పాంటోన్ ఇంపెనెట్రబుల్ కలర్స్‌లో లభ్యం. ధర రూ. 13,999.

**మోటో జీ37 పవర్**


6.6 అంగుళాల హెచ్‌డీం ఎల్‌సీడీ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, మీడియాటెక్ డైమెన్సిటీ 6400 ఎస్ఓసీ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 16 ఓఎస్, 1050 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 4జీబీం128జీబీ, 8జీబీం128జీబీ, 50 ఎంపీ మెయిన్ కెమెరా, 8ఎంపీ సెల్ఫీ కెమెరా, సైడ్ మౌంటెడ్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్, 7,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 30 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, 6 వాట్స్ వైర్డ్ రివర్స్ ఫాస్ట్ చార్జింగ్, 215 గ్రాముల బరువు, ఐపీ 64 రేటింగ్, పాంటోన్ నాటికల్ బ్లూ కలర్లో లభ్యం. ధర వేరియెంట్‌ను బట్టి రూ. 15,999/రూ. 18,999.

## వడదెబ్బతో తెలంగాణ ఉద్యమకారిణి మృతి..!



**రాజన్న సిరిసిల్ల, మే 22 ( నమస్తే తెలంగాణ):** తెలంగాణ ఉద్యమకారిణి, సిరిసిల్ల పట్టణానికి చెందిన గాలిపల్లి దత్తుబాయి (70) వడదెబ్బ(Sun Stroke)తో శుక్రవారం మరణించారు. గత నాలుగు రోజులుగా ఎండ తీవ్రతతో అవస్థలు పడిన దత్తుబాయి శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లోనే తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. దత్తుబాయి మృతి వార్త తెలిసి బీఆర్ఎస్ నేతలు, తెలంగాణ ఉద్యమకారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమె మృతి పట్ల సంతాపం ప్రకటించారు. తెలంగాణ సమాచారంస్వరాష్ట్ర సాధన కోసం 2001లో పార్టీ పెట్టిన కేసీఆర్‌పై అభిమానంతో గులాబీ పార్టీలో చేరిన దత్తుబాయి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2009లో కేటీఆర్ సిరిసిల్లలో ప్రాతినిధ్యం వహించినప్పటి నుంచి కేటీఆర్ వెంటనే నడిచింది. కేసీఆర్, కేటీఆర్‌లపై అభిమానంతో ఉద్యమంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో కూడా పార్టీ ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న దత్తుబాయిని కేటీఆర్ సైతం ఆప్యాయంగా పలకరించేవారు. దత్తుబాయి భర్త రాజేశం ఏడేండ్ల క్రితం మృతిచెందారు. వీరికి సురేష్, మహేష్, రమేష్‌లు సంతానం కాగా.. రమేష్ నాలుగేళ్ల క్రితం మృతిచెందాడు.

## మాట నిలబెట్టుకున్న రవీందర్ రావు.. కేసీఆర్ కప్ విజేతలకు రూ.1 లక్ష అందజేత..!




**రాజన్న సిరిసిల్ల, మే 22 (నమస్తే తెలంగాణ) :** న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మరోసారి తాను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. శుక్రవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో కేసీఆర్ కప్ విజేతగా నిలిచిన సిరిసిల్ల డాల్ఫిన్స్ జట్టుకు ఆయన రూ. 1 లక్ష అందజేశారు. ఏప్రిల్ 25న విజేతలకు కేటీఆర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. తెలంగాణ సమాచారం విజేతలకు ట్రోఫీ ప్రదానం సందర్భంగా న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు విజేత జట్టుకు రూ లక్ష నగదు అందిస్తానని వేదికపైనే ప్రకటించారు. ఏప్రిల్ 25న ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో కేసీఆర్ కప్ విజేతగా నిలిచిన సిరిసిల్ల డాల్ఫిన్స్ జట్టుకు ఆయన రూ. 1 లక్ష అందజేశారు. అనంతరం విజేతలకు స్వీట్లు అందించి, అభినందించారు. తమకు నగదు ప్రోత్సాహం అందించిన రవీందర్ రావుకు డాల్ఫిన్స్ క్రికెట్ జట్టు కెప్టెన్ షాదాబ్, క్రికెట్ టీం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత కంబాల మల్లారెడ్డి, డాల్ఫిన్స్ క్రికెట్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 16 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు ( Special Grade Deputy Collectors) , డిప్యూటీ కలెక్టర్లు ( Deputy Collectors) గా పనిచేస్తున్న మొత్తం 16 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ ( Transfers ) చేసింది. వరంగల్‌లో అడిషనల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న గట్టు సంధ్యారాణిని నిర్మల్ జిల్లాకు, నిర్మల్‌లో ఉన్న ఎల్ కిషోర్ కుమార్‌ను వరంగల్‌కు అదే హోదాలో బదిలీ చేసింది. సిద్దిపేటలో పనిచేస్తున్నడి. నాగరాజమ్మను అదే జిల్లాలో డీఆర్‌వోగా నియమించింది. రాష్ట్రంలో చీఫ్ ఎలక్టొరోల్ అధికారిగా ఉన్న ఆర్ దశరథ్‌ను నల్గొండ డీఆర్‌వోగా , మల్కాజిగిరిలో పనిచేస్తున్న మాలతి సముద్రాలను అక్కడే డీఆర్‌వోగా, డిప్యుటేషన్‌పై మైనారిటీ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న నాగలక్ష్మిని మహబూబాబాద్ డీఆర్‌వోగా బదిలీ చేసింది. హనుమకొండలో ఆర్డీవోగా పనిచేస్తున్న రాథోడ్ రమేష్‌ను నిర్మల్ జిల్లా డీఆర్‌వోగా, జీఏడీలో ఉన్నడి ప్రేంరాజ్‌ను సూర్యాపేట డీఆర్‌వోగా బదిలీ చేసింది. వీరితో పాటు మరికొందరిని డీఆర్‌వోలుగా, ఆర్డీవోలుగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన పదార్థం ఇది.. కానీ జాగ్రత్తగా తీసుకోవాల్సిందే..



వేసవి కాలం కావడంతో శరీరానికి చల్లదనం ఇచ్చే ఆహారాలు, పానీయాల వినియోగం పెరుగుతోంది. శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సంప్రదాయ పదార్థాల్లో గోండ్ కతీరా కూడా ఒకటి. సహజసిద్ధమైన ఈ గమ్‌ను చాలామంది శర్బత్‌లు, మిఠాయిలు, కూలింగ్ డ్రింక్స్‌లో ఉపయోగిస్తుంటారు. శరీరాన్ని చల్లగా ఉంచడంలో, హైడ్రేషన్ మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. అయితే గోండ్ కతీరాను సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకోవడం చాలా ముఖ్యమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషకాహార నిపుణుల ప్రకారం, గోండ్ కతీరాను ఉదయం ఖాళీ కడుపుతో లేదా మధ్యాహ్నానికి ముందు సమయంలో తీసుకోవడం ఉత్తమం. ముఖ్యంగా వేసవిలో దీనిని రోజులో తొందరగా తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం ఎక్కువగా అందుతుందని చెబుతున్నారు. రాత్రి సమయంలో లేదా అధిక మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియ మందగించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్నవారికి ఇది భారంగా అనిపిస్తుందని పేర్కొంటున్నారు.

**సరైన విధంగా నానబెట్టాలి..**

గోండ్ కతీరా నీటిలో నానిన తర్వాత జెల్‌లా మారుతుంది. ఇదే దాని చల్లదనానికి ప్రధాన కారణం. అయితే ఈ జెల్ ఆకృతి కొందరిలో జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే దీన్ని సరైన విధంగా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. గోండ్ కతీరాను తీసుకునే ముందు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మోతాదులో రాత్రంతా నీటిలో నానబెట్టాలని సూచిస్తున్నారు. తరువాత తయారైన జెల్‌లో ఒకటి నుంచి రెండు టేబుల్ స్పూన్ల వరకు తీసుకోవచ్చు. దీన్ని తగినంత ద్రవాలతో కలిపి తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. అయితే పొడిగా నేరుగా తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే గోండ్ కతీరా అందరికీ ఒకేలా అనుకూలించదని కూడా నిపుణులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, ఐబీఎస్, తరచుగా గ్యాస్ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే తక్కువ బీపీ ఉన్నవారు, ఇప్పటికే అధిక ఫైబర్ ఆహారం తీసుకునేవారు, జీర్ణక్రియ నెమ్మదిగా ఉండేవారు కూడా మోతాదుపై శ్రద్ధ పెట్టాలని చెబుతున్నారు. రోజంతా తక్కువ నీరు తాగే అలవాటు ఉన్నవారికి కూడా ఇది అసౌకర్యం కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

**భారీ భోజనం తరువాత వద్దు..**

అనారోగ్యం నుంచి కోలుకుంటున్నవారు లేదా ఆకలి తక్కువగా ఉన్నవారు కూడా దీన్ని జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. కొంతమంది మహిళలకు పీరియడ్స్ సమయంలో గోండ్ కతీరా తీసుకుంటే అధిక చల్లదనం కారణంగా అసౌకర్యంగా అనిపించే అవకాశం ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. వ్యాయామానికి ముందు, భారీ భోజనం చేసిన వెంటనే లేదా మందులతో పాటు గోండ్ కతీరా తీసుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మందులు తీసుకునే సమయానికి గోండ్ కతీరా మధ్య కనీసం రెండు నుంచి మూడు గంటల గ్యాప్ ఉండాలని సూచిస్తున్నారు. సరైన మోతాదులో, సరైన సమయంలో తీసుకుంటే గోండ్ కతీరా వేసవిలో శరీరానికి చల్లదనం అందించే మంచి సహజ పదార్థంగా ఉపయోగపడుతుంది. అయితే వ్యక్తిగత జీర్ణక్రియ, నీటి వినియోగం, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## సువేందు సహాయకుడి హత్య కేసులో బీజేపీ అభిమాని అక్రమ అరెస్ట్.. సీబీఐ క్లీన్‌చిట్‌తో విడుదల



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి సహాయకుడి హత్య కేసులో పోలీసులు పొరపాటుపడ్డారు. బీజేపీ అభిమానిని అక్రమంగా అరెస్ట్ చేశారు. అయితే సీబీఐ క్లీన్‌చిట్ ఇవ్వడంతో అతడు విడుదలయ్యాడు. దీనిపై రాజకీయ దుమారం చెలరేగింది. మే 6న సువేందు సహాయకుడు చంద్రనాథ్ రథ్‌పై దుండగులు కాల్పులు జరిపి హత్య చేశారు. దర్యాప్తు చేపట్టిన బెంగాల్ పోలీసులు ప్రధాన షూటర్ రాజ్‌కుమార్ సింగ్‌గా గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాకు చెందిన అతడి సమాచారాన్ని ఆ రాష్ట్ర పోలీసులకు అందించారు. కాగా, ఉత్తరప్రదేశ్ స్పెషల్ ఆపరేషన్ గ్రూప్‌కు చెందిన పోలీసులు నిందితుడి విషయంలో పొరపాటుపడ్డారు. అదే ప్రాంతానికి చెందిన అదే పేరున్న 28 ఏళ్ల రాజ్ సింగ్‌ను మే 10న అదుపులోకి తీసుకున్నారు. ఒక ఎమ్మెల్యే వివాహ వేడుకకు హాజరైన అతడు ఆ తర్వాత తన తల్లితో కలిసి అయోధ్యకు వెళ్లాడు. లక్నోకు తిరిగి వస్తుండగా యూపీ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి కోల్‌కతా పోలీసులకు అప్పగించారు. మరోవైపు అఖిల భారతీయ క్షత్రియ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన రాజ్ సింగ్, బీజేపీ నాయకులతో ఉన్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఈ కేసు చుట్టూ రాజకీయ ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ, ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాకు అసలు నిందితుడు రాజ్‌కుమార్ సింగ్‌ను మే 18న ముజఫర్‌నగర్‌లో అరెస్టు చేసింది. హత్య కోసం ఆయుధాలు సరఫరా చేశారన్న ఆరోపణపై బల్లియాకు చెందిన నవీన్ కుమార్ సింగ్‌ను కూడా అరెస్టు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో యూపీ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన రాజ్ సింగ్‌కు సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చింది. అతడు నిందితుడు కాదని నిర్ధారించింది. ఈ నేపథ్యంలో మే 20న కోల్‌కతా జైలు నుంచి అతడు విడుదలయ్యాడు. ఆ తర్వాత రాజ్ సింగ్ మీడియాతో మాట్లాడాడు. యూపీ పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయడంతో పాటు నేరం ఒప్పుకోవాలని ఒత్తిడి చేశారని, ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరించారని, కస్టడీలో చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించాడు. 'నన్ను అకారణంగా అదుపులోకి తీసుకుని, ఎన్‌కౌంటర్‌లో చంపేస్తారేమోనని ప్రతి రాత్రి నేను భయపడేవాడిని' అని ఆవేదన చెందాడు. అయితే ఈ కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిన సీబీఐకి ధన్యవాదాలు తెలిపాడు. అలాగే తన అరెస్టులో పాల్గొన్న పోలీసు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు విజ్ఞప్తి చేశాడు. మరోవైపు యూపీ పోలీసుల అక్రమ అరెస్ట్‌పై రాజకీయ దుమారం చెలరేగింది. పోలీస్ అధికారాలు, దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆప్ నేత సిసోడియా ఆరోపించారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. ఎలాంటి విచారణ లేకుండా ఏకంగా బీజేపీ వీరాభిమానిని అక్రమంగా అరెస్ట్ చేయడం దీనికి ఉదాహరణ అని సిసోడియా ఎద్దేవా చేశారు.

## వేసవిలో రోజూ పెరుగన్నం తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..



వేసవికాలంలో శరీరానికి చల్లదనం ఇచ్చే ఆహారాలను తీసుకోవడానికి ప్రజలు ఎక్కువగా ఇష్టపడతారు. అలాంటి ఆహారాల్లో పెరుగన్నం ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తేలికగా జీర్ణమయ్యే ఈ సంప్రదాయ వంటకం వేడికాలంలో శరీరానికి ఉపశమనం కలిగించడమే కాకుండా పొట్టకు కూడా హాయిని ఇస్తుంది. అయితే రెండు వారాల పాటు ప్రతిరోజూ పెరుగన్నం తింటే శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో తెలుసుకోవాలనే ఆసక్తి చాలామందిలో ఉంటుంది. నిపుణుల ప్రకారం, ఇది జీర్ణక్రియ నుంచి హైడ్రేషన్ వరకు పలు ప్రయోజనాలను అందిస్తుందని చెబుతున్నారు. పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన గట్ (జీర్ణ వ్యవస్థ) బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయి. అందువల్ల పెరుగన్నం తరచూ తింటే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు కడుపు ఉబ్బరం, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. అన్నం మృదువుగా ఉండటం వల్ల వేసవిలో సులభంగా జీర్ణమవుతుంది. ఫెర్మెంటెడ్ ఫుడ్స్‌ను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం గట్ ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**వేసవి సమస్యలను తగ్గిస్తుంది..**

పెరుగన్నం సహజసిద్ధంగా శరీరానికి చల్లదనం అందించే ఆహారం. పెరుగులో నీటి శాతం ఎక్కువగా ఉండటంతోపాటు పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ కూడా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటంలో సహాయపడతాయి. వేసవిలో డీహైడ్రేషన్, అలసట సమస్యలను తగ్గించడంలో పెరుగన్నం ఉపయోగపడుతుందని చెబుతున్నారు. దోసకాయ, కరివేపాకు వంటి పదార్థాలు కలిపితే మరింత చల్లదనం లభిస్తుంది. అంతేకాకుండా అధిక మసాలా లేదా నూనెతో చేసిన వంటకాలతో పోలిస్తే పెరుగన్నం తేలికగా ఉంటుంది. అన్నంలో కార్బోహైడ్రేట్లు ఉండటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. పెరుగులో ఉండే కొద్దిపాటి ప్రోటీన్, కొవ్వు కలిసి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి. దీనివల్ల మధ్యాహ్న సమయంలో అలసట తగ్గి శక్తి స్థాయిలు స్థిరంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**రోగ నిరోధక శక్తికి..**

పెరుగులోని ప్రోబయోటిక్స్ రోగనిరోధక శక్తిని కూడా బలోపేతం చేయడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. గట్ ఆరోగ్యం మెరుగుపడితే శరీర రక్షణ వ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుందని చెబుతున్నారు. రెండు వారాల వ్యవధిలోనే కొంతమేర జీర్ణ సమస్యలు తగ్గినట్లు చాలామంది గమనించే అవకాశం ఉందని వివరిస్తున్నారు. అయితే ప్రతిరోజూ పెరుగన్నమే తినడం వల్ల పోషకాల వైవిధ్యం తగ్గే ప్రమాదం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెరుగన్నంలో ఐరన్, ఫైబర్ వంటి కొన్ని పోషకాలు తక్కువగా ఉంటాయి. కాబట్టి కూరగాయలు, పప్పులు, పండ్లు వంటి ఇతర ఆహారాలను కూడా సమతులంగా తీసుకోవడం అవసరం. క్యారెట్ తురుము, దానిమ్మ గింజలు, వేయించిన గింజలు కలిపి తింటే ఈ వంటకం మరింత పోషకవంతంగా మారుతుంది.

**బరువు తగ్గేందుకు..**

ఇక పెరుగన్నాన్ని సరైన మోతాదులో తీసుకుంటే బరువు నియంత్రణకు కూడా ఉపయోగపడుతుంది. ఇది ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంచి మధ్యలో అనవసరమైన స్నాక్స్ తినే అలవాటును తగ్గిస్తుంది. అయితే అన్నం ఎక్కువగా తీసుకుంటే క్యాలరీలు పెరిగే అవకాశం ఉండటంతో పరిమిత మోతాదులో తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. వేసవిలో రెండు వారాల పాటు పెరుగన్నం తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం, జీర్ణక్రియలో మెరుగుదల, తేలికైన అనుభూతి వంటి ప్రయోజనాలు కలిగే అవకాశం ఉంటుంది.

అయితే సమతుల ఆహారంతోపాటు ఇతర పోషకాలు కూడా అందేలా జాగ్రత్తపడితేనే పూర్తి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

# ఎవరెస్ట్ యాత్రలో విషాదం.. ఇద్దరు భారతీయులు మృతి

**న్యూఢిల్లీ :** ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరం ఎక్కి కిందకు వస్తుండగా.. ఇద్దరు భారతీయులు తీవ్రంగా అలసిపోయి ప్రాణాలు పోగొట్టు కు న్నారు. 24 గంటల వ్యవధిలో ఇద్దరు మృతి చెందారు. ఒకేసారి 274 మంది ఎవరెస్ట్‌ను అధి రోహించగా.. వీరిలో నలుగురు భార తీయులు ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఎవరెస్ట్‌పైకి ఒకే రోజు వెళ్లడం ఇదే మొదటిసారి. శిఖరంపైకి చేరుకుని, దిగువకు వచ్చిన సమయంలోనే అస్వస్థతకు గురైన వీరిని కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని నేపాల్ అధికారులు తెలిపారు. ప్రపంచంలో అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్ట్‌పై విషాదం చోటు చేసుకుంది. ఎవరెస్ట్ యాత్రకు వెళ్లిన ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. పర్వతారోహణ ముగించుకొని వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్టు నేపాల్ అధికారులు తెలిపారు. నేనేపాల్ ఎక్స్‌పెడిషన్ ఆపరేటర్స్ అసోసియేషన్ సెక్రెటరీ జనరల్ రిషి భండారీ మాట్లాడుతూ.. బాధితులు శిఖరం నుంచి కిందకు దిగుతుండగా తీవ్ర అలసటతో అస్వస్థతకు గురైనట్టు చెప్పారు. మృతులను భారత్‌కు చెందిన అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేగా గుర్తించామని పేర్కొన్నారు.




వారిని రక్షించేందుకు తమ గైడ్స్ తీవ్రంగా ప్రయత్నించారని, అయినా ఫలితం లేకపోయిందని ఆయన తెలిపారు.
ఎవరెస్ట్ శిఖరాన్ని బుధవారం అధిరోహించిన 274 మందిలో భారత్‌కు చెందిన సందీప్ ఆరే, తులసి రెడ్డి పాల్వునూరి, అజయ్ పాల్ సింగ్ మరో ఇద్దరు ఉన్నట్లు ఎన్ఈపీఏ వెల్లడించింది. ఒకే రోజులోనే అత్యధిక సంఖ్యలో ఎవరెస్ట్‌ను అధిరోహించిన బృందంగా వీరు రికార్డు సృష్టించారు. కానీ, పర్వత శిఖరానికి చేరుకుని కిందకు దిగుతుండగా సందీప్ ఆరే అస్వస్థతతో మృతి చెందారు. గురువారం సాయంత్రం మరో బృందంలో వెళ్లిన అరుణ్ కుమార్ తివారీ తిరిగి వస్తుండగా మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. కిందికి దిగుతున్నప్పుడు నలుగురు షెర్పా గైడ్‌ల సహాయంతో తివారీ హిల్లరీ స్టెప్ సమీపంలో మరణించినట్లు సమాచారం. షెర్పా రెస్క్యూ బృందం కిందకు తీసుకువచ్చిన తర్వాత సందీప్ ఆరే క్యాంప్ ×× వద్ద మరణించాడు. సానికా షా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ మహిళా పర్వతారోహణ బృందంతో సహా పలువురు భారతీయులు ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన నేపథ్యంలో ఈ మంరణాలు సంభవించాయి. ప్రతికూల వాతావరణం, రవాణా కార్యకలాపాలపై ఒత్తిడితో ఈ ఏడాది ఎవరెస్ట్ పర్వతారోహణ సీజన్ ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో బుధవారం ఒక్కరోజే నేపాల్ వైపు (సౌత్ బేస్ క్యాంప్) నుంచి రికార్డు స్థాయిలో 274 మంది పర్వతారోహకులు మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకున్నారు. శిఖరాగ్రానికి చేరుకోవడానికి వీలు కల్పించే కీలక దశ అయిన తాడును బిగించే పని మే 13న పూర్తయింది. దీంతో ఈ ఏడాది పర్వతారోహణ సీజన్ అధికారికంగా ప్రారంభమైంది. నేపాల్ అధికారులు మౌంట్ ఎవరెస్ట్ అధిరోహణ కోసం 493 మందికి అనుమతులు జారీ చేయడంతో ఈ ఏడాది మౌంట్ ఎవరెస్ట్‌పై ఒక రికార్డు సంవత్సరంగా నిలిచే అవకాశం ఉంది. 1953లో టెన్జింగ్ నార్కే, సర్ ఎడ్మండ్ హిల్లరీ తొలిసారిగా ఈ పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించారు.

# ఐఏఎస్‌ల పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకు? సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** వెనుకబడిన తరగతుల్లోని క్రీమీ లేయర్ వర్గానికి రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం విచారిస్తోంది. ఈ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలను సంధించింది. కులం ఆధారంగా సామాజిక వెనుక బాటుతనాన్ని ఆర్థిక స్థితి అధిగమించగలదా? లేదా? అనే ప్రశ్నను ఈ పిటిషన్లు మళ్లీ తెరపైకి తెచ్చాయి. విచారణ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఐఏఎస్‌ల పిల్లలకు రిజర్వేషన్ల కోటా కొనసాగింపు సమంజసమేనా? అని ప్రశ్నించింది. దేశంలో రిజర్వేషన్లపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతులలో (బీసీ) ఆర్థికంగా, విద్యాపరంగా ఉన్నత స్థానాలకు చేరుకున్న కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను నిరంతరం పొడిగించడంపై పలు ప్రశ్నలను లేవనెత్తింది. కోటా ద్వారా సామాజిక పురోగతి సాధించిన కుటుంబాలు, కాలక్రమేణా రిజర్వేషన్ వ్యవస్థ నుంచి వెలుపలికి రావాలని కోర్టు మౌఖికంగా అభిప్రాయపడింది. ఫలాలు అందుకుని



సామాజికంగా, ఆర్థికంగా ఉన్నతస్థితికి చేరిన కుటుంబాలు.. అదే కోటాను తరతరాలుగా కోరుకోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. "తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్‌లై.. ప్రభుత్వ సర్వీసుల్లో కొనసాగి స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా అవసరమా?" అని సుప్రీం కోర్టు పలు ప్రశ్నలు సంధించింది. ఓబీసీ క్రీమీ లేయర్ (ధనికవర్గం) పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారకత ద్వారా సమాజంలో ఒక స్థాయి వస్తుందని పేర్కొన్నారు. "తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ అధికారులు.. ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడి ఉన్నతస్థానానికి చేరుకుని, వారిలో సామాజిక పురోగతి స్పష్టంగా కనిపిస్తోంది. ఇటువంటి వారందరినీ రిజర్వేషన్ల నుంచి మినహాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. కానీ, ఆ మినహాయింపులను వారు సవాలు చేస్తున్నారు. ఈ విషయాన్ని కూడా మనం మనసులో ఉంచుకోవాలి.. రిజర్వేషన్ల ద్వారా ప్రయోజనం పొంది ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరైంది కాదు... ఇలాగైతే రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి మనం ఎప్పటికీ బయపడలేం.. దీనిని తీవ్రంగా పరిగణించాల్సి ఉంది" అని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. ఈ కేసులో పిటిషనర్ల తరఫున హాజరైన సీనియర్ లాయర్ శశాంక్ రత్నూ .. సదరు వ్యక్తులను వారి జీతం ఆధారంగా కాకుండా, వారి హోదా ఆధారంగా మినహాయించారని తెలిపారు. దీనిపై లోతైన పరిశీలన అవసమని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కేటగిరీకి, క్రీమీలేయర్‌కు మధ్య స్పష్టమైన తేడా ఉండాలని కోరారు.

# తమిళనాడులో కాంగ్రెస్ కటీఫ్.. డీఎంకేతో పొత్తుకు బీజేపీ స్కెచ్

**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ కూటమి అనూహ్యంగా ఓటమిపాలైంది. దళపతి విజయ్ నాయకత్వంలోని కొత్త పార్టీని తమిళనాడు ఓటర్లు ఆదరించారు. టీవీకే 107 సీట్లతో అతిపెద్ద పార్టీగా నిలిచింది. కానీ, మ్యాజిక్ ఫిగర్‌ను దాటలేకపోవడంతో కాంగ్రెస్ మద్దతు ఇవ్వడానికి ముందుకొచ్చింది. డీఎంకే కూటమికి టాటా చెప్పేసి.. విజయ్‌తో చేతులు కలిపింది. ఈ పరిణామం డీఎంకేకు మింగుడుపడటం లేదు. దీంతో డీఎంకేను తన దారికి తెచ్చుకోడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తుందనే ఊహాగానాలు వెలువ డుతు న్నాయి. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాజకీయ పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. డీఎంకే– కాంగ్రెస్ కూటమి విచ్ఛిన్నం కావడంతో దీనిని బీజేపీ తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తుందా? పార్లమెంట్‌లో తన బలాన్ని పెంచుకోవడానికి సువర్ణావకాశంగా భావిస్తుందా? అంటే అవుననటున్నాయని ఎన్డీటీవీ వర్గాలు. వర్గాల ప్రకారం.. జాతీయ అంశాల్లో పార్లమెంట్‌లో డీఎంకేతో కలిసి పనిచేసే అవకాశాలపై బీజేపీ ఇప్ప టికే దృష్టి సారించింది. అసెంబ్లీ ఎన్నికల్లో జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినా.. సాధారణ మెజార్టీకి



అవసమైన సంఖ్యాబలానికి దూరంలో నిలిచిపోయింది. బీజేపీ ఆశలకు కారణాలు? ఈ క్రమంలో డీఎంకే కూటమిలోని కాంగ్రెస్ పార్టీ.. రెండు దశాబ్దాల సుదీర్ఘ బంధానికి ముగింపు పలికి విజయ్‌కు మద్దతు ప్రకటించింది. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన డీఎంకే.. కాంగ్రెస్‌ను 'వెన్నుపోటుదారు' అని అభివర్ణిస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. అంతేకాదు, లోక్‌సభలో తమ ఎంపీలు కాంగ్రెస్ సభ్యులతో కలిసి కూర్చోవడానికి ఇష్టపడటం లేదని, వారి సీట్లను మార్చాలంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు డీఎంకే లేఖ రాసింది. ఈ పరిణామాలతో కొన్ని కీలక అంశాలపై తమతో డీఎంకే కలిసి పనిచేసేందుకు సిద్ధపడొచ్చనే నమ్మకం బీజేపీలో కలిగిస్తున్నాయని వర్గాలు పేర్కొ న్నాయి. కొత్త పార్టీ టీవీకే చేతిలో ఓడిపోవడంతో డీఎంకే ప్రస్తుతం రాజకీయంగా ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఆరు దశాబ్దాలుగా తమిళ రాజకీయాలను శాసిస్తున్న ద్రవిడ పార్టీలు డీఎంకే, అన్నాడీఎంకేల ఆధిపత్యానికి గండి కొట్టి, రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని టీవీకే పూర్తిగా మార్చేసింది. అటు రాష్ట్రంలోనూ, ఇటు కేంద్రంలోనూ ప్రాంతీయ పార్టీ ప్రతిపక్షంలో ఉండటం చాలా కష్టమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తమతో కలిసి పని చేసేలా డీఎంకేను ఒప్పించడం సాధ్యమవుతుందని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్‌లో చేరడానికి ముందు అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలోని సంకీర్ణ కూటమిలో బీజేపీతో కలిసి డీఎంకే పనిచేసింది. కాబట్టి పాత బంధాన్నీ మళ్లీ పునరుద్ధరించుకోవడం అసాధ్యం కాదని నమ్ముతోంది.
డీలిమిటేషన్, సనాతన ధర్మం అడ్డంకలు కేంద్రం ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని డీఎంకే తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దక్షిణాది ప్రాధాన్యతను పూర్తిగా తగ్గించే ప్రయత్నాలని పేర్కొంటూ, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారాన్ని మొత్తం దాని చుట్టూనే అల్లింది. డీఎంకే ఎంపీలు నల్లదుస్తులతో నిరసనలు చేపట్టి, ఆ బిల్లు ప్రతులను మంట్లో కాల్చేశారు. కాబట్టి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని ఆ పార్టీకి ఈ విషయంలో తన వైఖరిని మార్చుకోవడం అంత సులభం కాదు. సనాతన ధర్మంపై డీఎంకే వైఖరి మరో చిక్కుముడి.

# పది రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడదల.. జూన్ 18వ తేదీనే పోలింగ్

**న్యూఢిల్లీ :** పార్లమెంట్‌లో బలాబలాలను మార్చే కీలకమైన రాజ్యసభ ఎన్నికల సమరానికి కేంద్ర ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేసింది. మొత్తంగా పది రాష్ట్రాల్లోని 24 స్థానాలకు జూన్ 18వ తేదీనే పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించడంతో.. దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు ప్రముఖుల పదవీకాలం ముగియనుండటంతో.. ఏపీ కోటాలోని ఆ నాలుగు సీట్లను దక్కించు కునేందుకు ప్రధాన పార్టీలు సన్నద్ధమయ్యాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం. దేశవ్యాప్తంగా ఖాళీ కాబోతున్న రాజ్య సభ స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేసింది. రాబోయే జూన్, జులై నెలల్లో పదవీకాలం ముగియనున్న 24 మంది రాజ్యసభ సభ్యుల స్థానాల కోసం ఎన్నికల షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. మొత్తం 10 రాష్ట్రాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ 24 స్థానాలకు జూన్ 18వ తేదీన పోలింగ్



నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అయితే ఈ ఎన్నికలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ వివరాలు మీకోసం. ఎన్నికల పూర్తి షెడ్యూల్ ఇదే..! రాజ్యసభ ఎన్నికల ప్రక్రియను జూన్ మొదటి వారం నుంచే వేగవంతం చేయనున్నారు. ముఖ్యంగా జూన్ 1వ తేదీన ఎన్నికల అధికారిక నోటిఫికేషన్ విడుదల అవుతుంది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 8వ తేదీ చివరి రోజు కాగా.. జూన్ 9వ తేదీన దాఖలైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగుతుంది. అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకోవడానికి జూన్ 11వ తేదీయే ఆఖరి రోజు. అయితే జూన్ 18వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ నిర్వహణ. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. జూన్ 20వ తేదీ కల్లా రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ మొత్తం అధికారికంగా ముగుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 4 స్థానాలకు పోరు..!
ఈ మొత్తం షెడ్యూల్‌లో ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఏపీ కోటాకు సంబంధించిన నాలుగు రాజ్యసభ స్థానాలకు కూడా జూన్ 18నే పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభలో ప్రాతి నిధ్యం వహిస్తున్న నలుగురు కీలక సభ్యుల పదవీకాలం జూన్ 26వ తేదీతో ముగియనుంది. పదవీ విరమణ చేయనున్న వారిలో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీష్ ఉన్నారు. వీరి ఆరు సంవత్సరాల పదవీకాలం ముగిసిపోనుండటంతో..

# "దమ్ముంటే రండి చూద్దాం..": భోజ్‌శాల వివాదంపై ధార్ ఎస్పీ సచిన్ శర్మ సంచలన వార్నింగ్

**మధ్యప్రదేశ్:** భోజ్‌శాల కాంప్లెక్స్‌ను సరస్వతి దేవి ఆలయంగా ప్రకటిస్తూ.. ముస్లింలు నమాజ్ చేసుకోవడానికి అనుమతి లేదని హైకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అయితే న్యాయస్థానం తీర్పు తర్వాత వచ్చిన తొలి శుక్రవారం ఈరోజే కాగా.. 23 ఏళ్లుగా కొనసాగుతున్న శుక్రవారం నాటి నమాజ్ ఆచారానికి బ్రేక్ పడింది. ఈక్రమంలోనే ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా ఉండేందుకు పోలీసులు పెద్ద ఎత్తున జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే ముస్లింలు నమాజ్ చేసేందుకు వచ్చి అల్లర్లు సృష్టించే అవకాశం ఉందన్న వార్తలు రాగా.. ధార్ ఎస్పీ సంచలన వార్నింగ్ ఇచ్చారు. దమ్ముంటే ఎవరైనా రండంటూ సవాల్ విసిరారు. దశాబ్దాలుగా నలుగుతున్న భోజ్‌శాల, కమల్ మౌలా మసీదు వివాదాస్పద కట్టడంపై మధ్యప్రదేశ్ హైకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కాంప్లెక్స్ పూర్తిగా సరస్వతి దేవి ఆలయమేనని స్పష్టం చేస్తూ.. హిందువులు పూర్తిస్థాయి పూజలు చేసుకునేందుకు కోర్టు పచ్చజెండా ఊపింది. ఈ తీర్పు




వచ్చిన తర్వాత ఈరోజే మొదటి శుక్రవారం కావడంతో.. గత 23 ఏళ్లుగా ఇక్కడ ముస్లింలకు అనుమతిస్తున్న నమాజ్ ప్రక్రియకు బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధార్ జిల్లా యంత్రాంగం సరిహద్దుల్లో మును ఎన్న డూ లేని విధంగా భద్రతను కట్టుదిట్టం చేసింది. ఈక్రమంలోనే ధార్ ఎస్పీ సచిన్ శర్మ ఓ సంచలన వార్నింగ్ ఇచ్చారు. ఇది కాస్తా ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ధైర్యముంటే చట్టాన్ని సవాల్ చేయండంటూ..!
కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ కొన్ని వర్గాలు బలవంతంగా ప్రార్థనలు చేయడానికి ప్రయత్నించవచ్చనే నిఘా వర్గాల హెచ్చరికలతో పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. ఈ క్రమంలోనే ధార్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సచిన్ శర్మ సంచలన వార్నింగ్ ఇచ్చారు. ఇది కాస్తా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. పోలీస్ జీపుపై నిలబడి ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మాటలు సంచలనం సృష్టిస్తున్నాయి. "చట్టాన్ని సవాల్ చేయగలమని ఎవరికైనా ధైర్యం, నమ్మకం ఉంటే.. వారు రేపు (మే 22వ తేదీ శుక్రవారం రోజు) ప్రయత్నించి చూడవచ్చు. మేము అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై అత్యంత కఠినమైన చర్యలు ఉంటాయి" అని ఎస్పీ సచిన్ శర్మ అత్యంత కఠిన స్వరంతో హెచ్చరించారు. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను తాము తూచా తప్పకుండా అమలు చేస్తామని.. ఎట్టి పరిస్థితిలోనూ శాంతిభద్రతల విషయంలో రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. అలాగే భోజ్‌శాల తీర్పుపై సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించినా.. కోర్టు ఆర్డర్లను వక్రీకరిస్తూ పోస్టులు పెట్టినా ఊపేక్షించబోమని హెచ్చరించారు. ఆయన వ్యక్తం చేశారు.

# 'బక్రీద్ రోజు బహిరంగ ప్రదేశాల్లో ఆ జంతువులను అస్సలే బలివొద్దు': ఢిల్లీ సర్కార్




**న్యూఢిల్లీ :** రాబోయే బక్రీద్ పండుగ వేళ జాతీయ రాజధాని ఢిల్లీలో శాంతిభద్రతల పరిరక్షణ, జంతు సంరక్షణే ధ్యేయంగా రేఖా గుప్తా ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. బహిరంగ ప్రదేశాలలో జంతువుల బలులపై పూర్తి నిషేధం విధిస్తూ మంత్రి కపిల్ మిశ్రా కఠినమైన మార్గదర్శకాలను జారీ చేశారు. ముఖ్యంగా ఆవులు, దూడలు, ఒంటెలను వధించడం తీవ్రమైన నేరమని.. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం. మే 28వ తేదీన దేశవ్యాప్తంగా జరుపుకోబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఢిల్లీ ప్రభుత్వం అత్యంత కఠినమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. జాతీయ రాజధాని పరిధిలో ఆవులు, దూడలు, ఒంటెలు, ఇతర నిషేధిత జంతువులను బలి ఇవ్వడం పూర్తిగా చట్టవిరుద్ధమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వివరించింది. పండుగ వేళ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు జంతు సంరక్షణ చట్టాలను తూచా తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించింది. బహిరంగంగా బలి ఇస్తే కఠిన చర్యలు..! ఢిల్లీ అభివృద్ధి శాఖ మంత్రి కపిల్ మిశ్రా ఈ ప్రత్యేక అడ్వైజరీని విడుదల చేస్తూ.. రోడ్లు, వీధులు, బహిరంగ మైదానాలు లేదా నివాస ప్రాంతాల్లో ఎలాంటి జంతు బలులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. కేవలం ప్రభుత్వం చట్టబద్ధంగా అనుమతించిన నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే కుర్బానీ ప్రక్రియను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కపిల్ మిశ్రా సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్ట్ చేశారు. అందులో మాట్లాడుతూ.. "బక్రీద్ పండుగ వేళ గోవులకు సంబంధించిన జాతులు, ఆవులు, దూడలు, ఒంటెలు ఇతర చట్టప్రకారం నిషేధించబడిన జంతువులను బలి ఇవ్వడం పూర్తిగా నేరం. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి" అని పేర్కొన్నారు. వ్యర్థాలను డ్రైనేజీ, రోడ్లపై పడేసినా..! అంతేకాకుండా బలి ఇచ్చిన తర్వాత మిగిలిపోయే వ్యర్థాలను రోడ్లపై, డ్రైనేజీలలో లేదా పబ్లిక్ ప్రదేశాలలో పారబోయడంపై పూర్తి నిషేధం విధించారు. వ్యర్థాల నిర్వహణను నిర్లక్ష్యం చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగ రోజుల్లో బహిరంగ ప్రదేశాల్లో జంతువుల కొనుగోళ్లు, అమ్మకాలను కూడా ప్రభుత్వం చట్టవిరుద్ధంగా ప్రకటించిందని చెప్పారు. అక్రమంగా జంతువులను రవాణా చేయడం, నిషేధిత జంతువుల వధ, జంతు హింస వంటి కేసులపై ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీసులను, జిల్లా మేజిస్ట్రేట్లను ఆదేశించారు.

# 'కాక్రోచ్ జనతా పార్టీ' ట్రెండ్‌పై స్పందించిన శశి థరూర్.. విపక్షాలు ఆ పని చేయాలంటూ సూచన

**న్యూఢిల్లీ :** సోషల్ మీడియాలో కేవలం ఐదు రోజుల్లోనే కోట్ల మంది ఫాలోవర్లను సంపాదించుకుని సంచలనం సృష్టిస్తున్న వ్యంగ్యాత్మక రాజకీయ పార్టీ అయిన కాక్రోచ్ జనతా పార్టీకి ఎక్స్ గట్టి షాక్ ఇచ్చింది. ముఖ్యంగా ఈ పార్టీకి చెందిన ఎక్స్ ఖాతాను నిలిపి వేసింది. దీంతో దేశ వ్యాప్తంగా ఈ అంశంపై చర్చలు సాగు తున్నా యి. యువత తమ అసంతృప్తిని, ఆవే దనను వెళ్లగక్కే ఇలాంటి వేదికలను మూసివేయడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ మండి పడ్డారు. అలాగే ప్రతిపక్షాలు దీన్ని ఓ సదవకాశంగా మలుచుకుని.. ముందుకెళ్లాలని సూచించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. ప్రస్తుతం భారత రాజకీయాలను షేక్ చేస్తూ.. సోషల్ మీడియాను మొత్తం ఊపేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీకి ఎక్స్ గట్టి షాక్ ఇచ్చింది. ముఖ్యంగా ఈ




పార్టీకి సంబంధించిన ఎక్స్ ఖాతాను భారత్‌లో నిలిపి వేశారు. దీంతో దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ప్రభుత్వ చట్టపరమైన అభ్యర్థన మేరకు ఈ చర్యలు తీసుకోవడం పట్ల కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశి థరూర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డిజిటల్ మాధ్యమాల్లో యువత తమ గొంతుకను వినిపించే ఇలాంటి అకౌంట్లను మూసివేయడం "తీవ్ర వినాశకరం, వివేక శూన్యం" అని అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, హాస్యం, వ్యంగ్యం, ప్రజల అసంతృప్తిని వ్యక్తపరచడానికి తగిన వేదికలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.
ఐదు రోజుల్లోనే 19 మిలియన్ల ఫాలోవర్లు..! కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే ఈ ప్లాట్‌ఫారమ్ ఇన్‌స్టాగ్రామ్‌లో 19 మిలియన్లకు పైగా ఫాలోవర్లను సంపాదించుకోవడంపై శశి థరూర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కేవలం వారం రోజుల క్రితం పుట్టుకొచ్చిన ఈ వేదిక సాధించిన అనూహ్య వృద్ధి తనను ఎంతగానో ఆకర్షించిందని ఆయన ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. భారతదేశంలో నిలిపివేయబడటానికి ముందే ఈ సంస్థ అధికారిక ఎక్స్ అకౌంట్ 2 లక్షలకు పైగా ఫాలోవర్లను కలిగి ఉండటం దీని క్రేజ్‌కు నిదర్శనం అని చెప్పుకొచ్చారు. ఈ వేదిక వెనుక ఉన్న యువత అంతరంగాన్ని తాను అర్థం చేసుకోగలనని థరూర్ అన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలు లేక, తీవ్ర నిరాశలో ఉన్న ఎందుకు డిమాండ్ చేశారు.

# పఠాన్‌కోట్ జాతీయ రహదారిపై సీసీటీవీలు.. సైనిక కదలికల ఫుటేజ్ పాకిస్తాన్‌కు పంపిన వ్యక్తి అరెస్ట్

**న్యూఢిల్లీ :** భారత సరిహద్దు రక్షణను దెబ్బతీసేందుకు పొరుగు దేశం పన్నుతున్న సరికొత్త డిజిటల్ కుట్ర పంజాబ్‌లో బట్టబయలైంది. జాతీయ రహదారులపై చట్టవిరుద్ధంగా సీసీటీవీ కెమెరా లను అమర్చి.. సైనిక బలగాల కదలికల ఫుటేజీని పాకిస్థాన్‌కు లైవ్‌లో పంపుతున్న ఓ వ్యక్తిని తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతడికి మరో ముగ్గురు సాయం చేయగా.. వారిని పట్టుకునేందుకు కూడా పోలీసులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. మరి ఈ కేసు ఎలా వెలుగులోకి వచ్చిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం పదండి. భారత రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని సరిహద్దుల అవతల నుంచి సాగుతున్న ఒక భారీ అంతర్జాతీయ గూఢచర్య నెట్‌వర్క్‌ను పంజాబ్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. భారత సైన్యం, పారామిలటరీ దళాల కదలికలకు సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లకు చేరవేస్తున్న ఒక నింది



తుడిని పఠాన్‌కోట్ పోలీసులు అరెస్ట్ చేశారు. పఠాన్‌కోట్–జమ్మూ జాతీయ రహదారి–44 పై ప్రత్యేకంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి.. రక్షణ దళాల వాహనాల రాకపోకలను పాక్‌తో పాటు విదేశాల్లోని ఆపరేటర్లకు ఎలక్ట్రానిక్ పద్ధతిలో లైవ్ ఫుటేజ్ పంపుతున్నట్లు దర్యాప్తులో తేలింది. హైవేపై రహస్య నిఘా.. దుబాయ్ నుంచి ఆదేశాలు! పోలీసుల కథనం ప్రకారం.. పఠాన్‌కోట్ జిల్లా చక్ ధరివాల్ గ్రామానికి చెందిన బల్జీత్ సింగ్ అలియాస్ బిట్టూ అనే వ్యక్తిని సుజాన్‌పూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఏడాది జనవరిలో సుజాన్‌పూర్ సమీపంలోని హైవేపై ఉన్న ఒక దుకాణంలో ఇంటర్నెట్ ఆధారిత సీసీటీవీ కెమెరాను అమర్చినట్లు నిందితుడు అంగీకరించాడు. దుబాయ్‌లోని ఒక అపరిచిత వ్యక్తి నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ నిఘా ఏర్పాటు చేశాడని.. ఇందుకు గానూ అతనికి రూ. 40,000 అందినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి వైఫై రూటర్, సీసీటీవీ కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బల్జీత్‌తో పాటు విక్రమ్‌జిత్ సింగ్, బల్విందర్ సింగ్, తరణ్‌ప్రీత్ సింగ్ అనే మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముఖ్యంగా మరో ముగ్గురు నిందితుల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. చైనా మేడ్ సోలార్ కెమెరాలతో ఐఎస్ఐ కుట్ర.. పంజాబ్ వ్యాప్తంగా సైనిక స్థావరాలపై నిఘా పెట్టేందుకు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ అత్యంత హైటెక్ పద్ధతులను వాడుతున్నట్లు పంజాబ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) గౌరవ్ యాదవ్ వెల్లడించారు.

# రాహుల్ గాంధీ చెప్పిన పథకం.. ఏపీలో అమలు చేయాల్సిన టైమ్ వచ్చిందంటున్న విజయసాయిరెడ్డి!



**అమరావతి:** పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఏపీ ప్రభుత్వానికి ముఖ్య సూచన చేశారు. రాష్ట్రంలోని పేద కుటుంబాలకు కనీస ఆదా యాన్ని అందించే.. సార్వత్రిక ప్రాథ మిక ఆదాయం పథకాన్ని అమలు చేయా లని సూచి ంచారు. దీని వలన రాష్ట్రంలోని 85 లక్షల కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరు తుందని.. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అయ్యే ఖర్చు కంటే.. దీనికి అయ్యే వ్యయం తక్కువేనన్నారు విజయ సాయిరెడ్డి. అయితే ఇలాంటి పథకాన్నే 2019లో న్యాయ్ పేరుతో రాహుల్ గాంధీ ప్రకటిం చారు. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ధరలు రోజు రోజుకూ చుక్కలను తాకుతూ మధ్యతరగతి జీవి నడ్డి విరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కీలక సూచన చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పేద కుటుంబాలకు సార్వ త్రిక ప్రాథమిక ఆదాయం పథకం అమలు చేయాలని అవసరం ఉందని అన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న 50 శాతం కుటుంబాలకు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా నెలకు రూ.10,000 చొప్పున సార్వత్రిక ప్రాథమిక ఆదాయం అందించే పథకాన్ని అమలు చేయాల్సిన సమయం వచ్చిందని విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. అనేక సంక్షేమ పథకాలతో పోలిస్తే ఎలాంటి అవినీతి, అసమర్థ నిర్వహణ, లీకేజీలకు తావులేకుండా దీనిని అమలు చేస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో ఏటా రూ. లక్ష కోట్ల ఖర్చుతో అత్యంత పేదరికంలో ఉన్న 85 లక్షల కుటుంబాలకు నేరుగా ఉపయోగపడుతుందని విజయసాయిరెడ్డి సూచించారు. ప్రభుత్వం ప్రస్తుతం సంక్షేమంపై ఇప్పటికే ఖర్చు చేస్తున్న దాదాపు రూ.1.13 లక్షల కోట్ల కంటే ఇది తక్కువే అన్నారు విజయసాయిరెడ్డి. మరోవైపు విజయసాయిరెడ్డి ఆలోచన తరహాలోనే 2019లో కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ ఓ పథకాన్ని ప్రతిపా దించారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే న్యాయ్ పథకాన్ని అమలు చేస్తామని అప్పట్లో ప్రకటించారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం న్యాయ్ పథకం తెస్తామని అప్పట్లో గ్రాంధీ.. ప్రకటించారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ వివాదాన్ని ఇక వదిలేయండి.. వాళ్లపై మాత్రం కేసులు తప్పవు: జనసేన కీలక ప్రకటన

**అమరావతి:** పవన్ కళ్యాణ్, నాదెండ్లపై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. రాష్ట్ర వ్యా ప్తంగా జనసైనికులు ప్రొఫెసర్ నాగేశ్వర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే నాగేశ్వర్ తన వ్యాఖ్యల్ని ఉపసంహరి ంచుకోవడంతో జనసేన పార్టీ మళ్లీ స్పంది ంచింది. ఇంతటితో ఈ వివాదాన్ని వదిలేయాలని జనసేన పార్టీ ఒక ప్రకటనను విడుదల చేసింది. అదే సమయంలో తప్పుడు ప్రచారం చేసి వాళ్లపై కేసులు తప్పవన్నారు. రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నాదెండ్ల మనోహర్‌పై చేసిన వ్యాఖ్యలపై జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా ద్వారా ప్రొఫెసర్ నాగేశ్వర్ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. జనసేన పార్టీ




పీఏసీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్, కూటమిపై తప్పుడు వార్తను, ఆయన చేసిన ఆ వ్యాఖ్యలను బేషరతుగా ఉపసం హరి ంచుకోవడాన్ని జనసేన పార్టీ తరపున స్వాగతి స్తుందన్నారు. సీనియర్ ఎనలిస్ట్‌గా, మాజీ ఎమ్మెల్సీగా, ప్రొఫెసర్‌గా ఆయనకు ఉన్న అనుభవం, ఆయన చేసే విశ్లేషణలపై తమకు గౌరవం ఉందన్నారు. అయితే ఇటువంటి అవాస్తవ వార్తలు భవిష్యత్తులో నాగేశ్వర్ దృష్టికి వచ్చినప్పుడు, దయచేసి అందిస్తామన్నారు.

## మంత్రి లోకేష్ జం కేంద్ర మాజీ మంత్రి చిదంబరం.. ఆ ఇంటర్వ్యూతో ఎక్స్ వేదికగా కొత్త డిబేట్



**అమరావతి:** దక్షిణాది రాష్ట్రాల డీలిమిటేషన్ అంశంపై సరికొత్త డిబేట్ మొదలైంది. కేంద్ర మాజీ మంత్రి చిదంబరం, మంత్రి నారా లోకేష్‌ల మధ్య ట్వీట్ వార్ నడుస్తోంది. మంత్రి లోకేష్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూపై స్పందిస్తూ చిదంబరం ట్వీట్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందన్నారు. చిదంబరం ట్వీట్‌కు మంత్రి నారా లోకేష్ కర్షీడా కౌంటరిచ్చారు. డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ ఎందుకు వ్యతిరేకించిందని ప్రశ్నించారు లోకేష్. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశం హీట్ పెంచింది. కేంద్రం జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కొందరు వాదిస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం డీలిమిటేషన్‌పై ఏపీ మంత్రి నారా లోకేష్ ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూపై స్పందిస్తూ ట్వీట్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం గురించి కొన్ని లెక్కలు చెప్పుకొచ్చారు. చిదంబరం ట్వీట్‌కు మం త్రి లోకేష్ కూడా కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియాలో వీరిద్దరి మధ్య ట్వీట్ వార్ చర్చ నీయాంశంగా మారింది. 'నా యువ మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ డీలిమిటేషన్ గురించి మాట్లాడే ముందు లెక్కలు సరిచూసుకోవాలి. ప్రతిపక్ష పార్టీలు రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి ఓడించాయి.. ఎందుకంటే ఆర్టికల్ 81ని ఎలాంటి మార్పు లేకుండా వర్తింపజేస్తే.. ఐదు దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభలో ప్రాతినిధ్యం పరంగా నష్టం జరుగుతుందని లెక్కలు చెబుతున్నాయి. దీనివల్ల కొన్ని ఉత్తర భారతంలోని రాష్ట్రాలు లాభపడతాయి. ప్రతి రాష్ట్రానికి లోక్‌సభలో ప్రాతినిధ్యాన్ని 50% పెంచడం ద్వారా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ విషయాలన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించింది. కానీ కేంద్రానిది ఒక భ్రమ అని బయటపడింది. లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్యాన్ని ప్రాతినిధ్యం తగ్గిపోతుంది

## కర్నూలు కోర్టు సంచలన ఆదేశాలు.. స్విగ్గీ ఎండీకి నాన్‌బెయిలబుల్ వారెంట్, చికెన్ ముక్కలు ఎంత పనిచేశాయి

కర్నూలు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సంచలన ఆదేశాలు జారీ చేసింది. స్విగ్గీ యాప్ ఎండీ, సిబ్బందికి కమిషన్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. గతేడాది వెజ్ బిర్యానీలో చికెన్ ముక్కలు రావడంతో కర్నూలు వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించిన వ్యక్తి. ఫిర్యాదు చేసిన వ్యక్తికి రూ.55వేలు ఇవ్వాలని కమిషన్ ఆదేశాలు. కానీ పరిహారం ఇవ్వలేదు, కోర్టుకు హాజరుకాని స్విగ్గీ యాప్ నిర్వాహకులు.. నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ. చాలామంది ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్ పెడుతుంటారు.. రెస్టారెంట్ నుంచి డెలివరీ బాయ్ ఇంటికి తీసుకొచ్చి ఇస్తుంటాడు. ఒక్కొక్క సందర్భంలో ఫుడ్ డెలివరీకి సంబంధించి సమస్యలు ఎదురవుతుంటాయి. ఒకటి ఆర్డర్




పెడితే ఇంకోటి రావడం.. కొన్ని ఐటెమ్స్‌కు గడువు ముగియడం.. ఇలా ఇబ్బందులు ఎదురవుతుంటాయి. కర్నూలులలో కూడా అదే జరిగింది. ఓ వ్యక్తి స్విగ్గీ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ పెట్టాడు.. వెజ్ బిర్యానీ ఆర్డర్ పెడితే అందులో చికెన్ ముక్కలు వచ్చాయి. వెంటనే ఆ వ్యక్తి వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించగా.. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ చేస్తున్న సంస్థ ఎండీ, సిబ్బందికి నాన్ బెయిల్ వారెంట్ జారీ అయ్యింది. కర్నూలుకు చెందిన ఓ వ్యక్తి గతేడాది డిసెంబరులో ఆన్‌లైన్ యాప్ ద్వారా ఫుడ్ ఆర్డర్ పెట్టాడు. స్థానిక ఆర్ఎస్‌రోడ్డులో ఉన్న న్యూ అప్సరా హోటల్‌లో వెజ్‌బిర్యానీ ఆర్డర్ చేశారు. డెలివరీ బాయ్ ఆ ఫుడ్ తీసుకొచ్చి ఇచ్చాడు.. అయితే ఆ వెజ్ బిర్యానీలో చికెన్ ముక్కలు వచ్చాయి. దీంతో సదరు వ్యక్తి మనస్తాపంతో జిల్లా వినియో గదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించారు. వినియోగదారుల ఫోరమ్‌లో పిటిషన్ వేసిన వ్యక్తి, యాప్ నిర్వాహకులు వారి వాదనలు వినిపించారు. గతేడాది 31న ఆన్‌లైన్ యాప్ నిర్వాహకులు, ప్రతివాదులు ఫిర్యాదు చేసిన వ్యక్తికి రూ.50 వేల ఆదేశించింది.

## ఏపీ ప్రజలు ఆ స్థలాలను దర్జాగా అమ్ముకోవచ్చు.. రిజిస్ట్రేషన్ చేయొచ్చు, ఉత్తర్వులు జారీ

**అమరావతి:** ఏపీ ప్రభుత్వం నిషేధిత జాబితాలో ఉన్నా..ఎ సైన్డ్ ఇంటిస్థలాల్ని అమ్ముకోవచ్చని తెలిపింది. ఆ పట్టా కేటాయించి పదేళ్లు నిండాలన్నారు. ఈ మేరకు పట్టా, ఇంటిపన్ను రసీదు చూపిస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారు. ఈ మేరకు రెవెన్యూశాఖ మార్గదర్శకాలు విడదల చేసింది. రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కొన్ని డాక్యుమెంట్లు సమర్పించాలి.. ఎవరైనా ఫేక్ పత్రాలు సమర్పిస్తే వారిపై కేసులు నమోదు చేస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు తీపికబురు చెప్పింది.. అసైన్డ్ స్థలాలన్ని అమ్ముకోవచ్చని తెలిపింది. ఈ స్థలాలను కేటాయించిన పదేళ్ల తర్వాత ఇంటి పట్టా, ఇంటిపపన్ను రసీదుల ద్వారా ఇతరులకు రిజిస్ట్రేషన్ పూర్తి చేయొచ్చు. ఒకవేళ ఆ స్థలం 22ఎ నిషేధిత భూముల జాబి తాలో ఉన్నా సరే రిజిస్ట్రేషన్ చేయాల్సిందేనని తేల్చి చెప్పింది. ఎలాంటి డాక్యుమెంట్లు, ఎన్వో సీలు అవసరం లేదని తెలిపారు. అసైన్డ్ స్థలాల్లో నిర్మించిన ఇళ్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌లకు మార్గదర్శకాలు జారీ చేశారు. అసైన్డ్ స్థలాలన్ని రిజిస్ట్రేషన్ చేసే సమయంలో జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు ఈ మార్గదర్శకాలను పాటించాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు.



అంతేకాదండోయ్ ఇంటి స్థలం, పన్ను రసీదు, మిగిలిన డాక్యుమెంట్లు నకిలీవి సమర్పిస్తే వారిపై చర్యలు తీసుకుంటారు.. సివిల్, క్రిమినల్ చర్యలూ తీసుకుంటారు.

ఈ అసైన్డ్ స్థలంలో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసేందుకు.. ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించిన పట్టాతో పాటుగా అసైన్డ్ భూమికి సంబంధించిన ఆర్డర్ పత్రాల్ని రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించాల్సి ఉంటుంది. అలాగే ఇంటికి సంబంధించిన పన్ను రసీదు, మిగిలిన పత్రాలను కూడా అందించాల్సి ఉంటుంది. ఆ ఇంటిని రిజిస్ట్రేషన్ చేయబోయే వ్యక్తి నిజమైన లబ్ధిదారుడు, చట్టబద్ధమైన వారసులై ఉండాలి. ఒకవేళ వారసులైతే డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంంబర్ సర్టిఫికేట్ కూడా ఇవ్వాల్సిందే.

# "బంగారు" సీమ.. కర్నూలులోనే కాదు, మరో జిల్లాలోనూ గోల్డ్ మైన్స్.. మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

**కర్నూలు జిల్లా :** జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభానికి సిద్ధమైంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వచ్చే నెల 27న జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభిస్తారని సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర తాజాగా జొన్నగిరిలో పర్యటించారు. టీడీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన జొన్నగిరితో పాటుగా అనంతపురం జిల్లా రామగిరిలోనూ గోల్డ్ మైన్స్ ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా బంగారు ఉత్పత్తిని ప్రారంభించేందుకు అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. కర్నూలు జిల్లా జొన్నగిరి మండలంలో దేశంలోనే తొలి ప్రైవేట్ గోల్డ్ మైన్ ప్రారంభానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. జూన్ నెలలో జొన్నగిరి గోల్డ్ మైన్స్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించారు. అయితే కర్నూలు జిల్లాలోనే కాకుండా



రాయలసీమలోని మరో జిల్లాలో ఉన్న గోల్డ్ మైన్స్ పైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అనంతపురం జిల్లా రామగిరిలో ఉన్న గోల్డ్ మైన్స్‌పైనా ఏపీ సర్కారు ఫోకస్ పెట్టింది. ఈ విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం రోజున కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరిలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వంలో మైనింగ్ శాఖలో రూ. 4 వేల కోట్లు అధిక రాబడి వచ్చిందన్నారు కొల్లు రవీంద్ర. జియో మైసూర్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థ జొన్నగిరిలో బంగారు శుద్ధి, ఉత్పత్తికి సిద్ధమైందని.. ఇందుకోసం అత్యాధునిక టెక్నాలజీతో పనిచేసే యంత్రాలను ఉపయోగించనున్నట్లు తెలిపారు. జొన్నగిరిలో టన్ను మట్టి నుంచి ఒక గ్రాము బంగారం తీయవచ్చున్నారు. ప్రస్తుతం 300 మీటర్ల వరకూ తవ్వకాలు జరిగాయని.. భవిష్యత్తులో 2. కి.మీ లోతు వరకూ తవ్వకాలు జరపనున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలోని రామగిరిలో కూడా గోల్డ్ మైన్స్‌ను గుర్తించామని కొల్లు రవీంద్ర వివరించారు.

మరోవైపు రామగిరి గోల్డ్ మైన్స్ సుమారు 20 ఏళ్ల కిందట మూసేశారు. వైసీపీ ప్రభుత్వంలో గనుల్లో తవ్వకాల కోసం సంస్థలను ఎంపిక చేసే ప్రయత్నాలు జరిగాయి. అయితే ఆ తర్వాత అడుగులు ముందుకు పడలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి రామగిరితో పాటుగా, రొద్దం మండలంలోని బొక్కసంపల్లి, కదిరి మండలం జౌకుల ప్రాంతాల్లో గోల్డ్ ఫీల్డ్ బ్లాకులు ఉన్నాయి. రామగిరి విషయానికి వస్తే భారత్ గోల్డ్ మైన్ అనే కంపెనీ 1984లో తవ్వకాలు జరిపింది. 2001లో ఆపేసింది. ఏటా 124 కిలోల బంగారం ఉత్పత్తి కారణాలతో ఆపేశారు.

## తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త.. అభిషేక సేవ సమయంలో సామాన్య భక్తులకు దర్శన భాగ్యం


**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.. టీటీడీ పరిస్థితిని పర్యవేక్షిస్తూ భక్తులకు వేగంగా దర్శనం పూర్తయ్యేలా చూస్తోంది. తిరుమలలో రద్దీ కారణంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తోంది. భక్తుల రద్దీ దృష్ట్యా టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవారి అభిషేక సేవ సమయంలో సామాన్య భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. రోజుకు అదనంగా మరో 15వేల మందికి దర్శనాలు కల్పిస్తున్నట్లు టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలో వేసవి రద్దీ కనిపిస్తోంది.. మూడు రోజులుగా భక్తులు భారీగా తరలివస్తున్నారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. రద్దీని ఎప్ప టికప్పుడు అంచనా వేస్తూ భక్తుల్ని దర్శనాలకు అనుమతిస్తోంది.



తిరుమలలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నామని టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి తెలి పారు. టైమ్ మేనేజ్మెంట్, క్యూలైన్ల నిర్వహణ, నిరంతరం పర్యవేక్షణ ఉంటోం దన్నారు. టీటీడీ నిర్ణయాలతో వీలైనంత ఎక్కు వమంది భక్తులకు దర్శనం కల్పిస్తున్నామన్నారు. తిరుమలలో రద్దీ పెరగడంతో ప్రతిరోజూ సాధారణ దర్శనాలతో పాటు అదనంగా 15 వేల మందికిపైగా భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని అడిషనల్ ఈవో తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయంలో అభిషేక సేవ సమయంలోనూ ఐదు వేల మంది సర్వదర్శన భక్తులకు దర్శనం కల్పిస్తున్నామన్నారు. తిరుమల శ్రీవారికి గురువారం రోజు నిర్వహించే కైంకర్యాల కారణంగా దర్శన సమయం తక్కువగా ఉందన్నారు. అయినా సరే తొలిసారి రికార్డు స్థాయిలో 79 వేల మందికి శ్రీవారి దర్శనం కల్పించామన్నారు. ఇది టీటీడీ పనితీరుకు నిదర్శనం అన్నారు. ప్రతి గంటకు కొండపై క్యూలైన్ల పరిస్థితిని ఉన్నతాధికారులు సమీక్షిస్తూ, అవసరమైన నిర్ణయాలను తక్షణమే అమలు చేయడంతో దర్శన తమైందని తెలిపారు.

## అమ్మాయి కోసం రోడ్డుపై స్నేహితుల మధ్య ఫైట్.. విజయవాడలో థార్ జీప్‌లతో బీభత్సం.. జనం పరుగులు

**విజయవాడ :** విజయవాడలో గురువారం రాత్రి సినిమా రేంజ్ సీన్‌లు కనిపించాయి. ఇద్దరు యువకులు థార్ జీప్‌లతో బీభత్సం సృష్టించారు. ఓ యువతి విషయంలో ఇద్దరి మధ్య వివాదం మొదలైంది. చివరికి థార్ జీపులతో ఢీకొట్టుకున్నారు. ఆ తర్వాత రాడ్లతో జీప్‌లు ధ్వంసం చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వచ్చారు... ఒకరిని అరెస్ట్ చేయగా, మరొకరు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. విజయవాడలో ఇద్దరు యువకులు బీభత్సం సృష్టించారు. మొన్నటి వరకు స్నేహి తులుగా ఉన్న ఇద్దరికి ఓ అమ్మాయి విషయంలో గొడవ మొదలైంది. వారిద్దరి మధ్య ఈ వివాదం మరింత ముందిరింది.. చివరికి ఇద్దరు స్నేహితులు



నడిరోడ్డుపై కొట్టుకునే పరిస్థితి వరకు వెళ్లారు. ఇద్దరు థార్ కార్లతో రోడ్డుపై హంగామా చేశారు. ఇద్దరు రెండు కార్లతో ఢీకొట్టుకున్నారు. రెండు కార్లు ధ్వం సమైనా సరే వెనక్కు తగ్గలేదు. ఆ తర్వాత ఇద్ద రు బ్యాటల్‌తో ఘర్షణకు దిగారు.. ఈ ఘ టనతో జనాలు భయపడ్డారు. చివరికి రంగంలోకి దిగిన పోలీసులు ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. విజయవాడ హైటెన్షన్ రోడ్డులో జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. విజయవాడ తాడిగడప ప్రాంతానికి చెందిన లింగమనేని రోహిత్.. విజయవాడ భారతీ నగర్‌కు చెందిన బొల్లా ఓమ్ చిన్నతనం మంచి స్నేహితులు. రోహిత్ ఇంజినీరింగ్ చదువుతున్నాడు.. ఓమ్ తండ్రితో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చూసుకుంటున్నారు. వీరిద్దరి మధ్య కొంతకాలంగా ఓ యువతి విషయంలో వివాదం మొదలైంది. ఓమ్ రోహిత్‌కు ఫోన్ చేసి ఎక్కడున్నావని ఆరా తీశాడు.. అలా మెల్లిగా ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. తాను పటమట ఆర్ఆర్ గార్డెన్ హైటెన్షన్ రోడ్డులో ఉన్నానని రోహిత్ చెప్పాడు. ఇద్దరి మధ్య సవాళ్లు కూడా నడిచాయి.

# రూ. 10 రూపాయల నాణేలతో ఖరీదైన బైక్ కొనుగోలు.. చిన్ననాటి కల నిజం చేసుకున్న చేపల వ్యాపారి

**బాపట్ల జిల్లా :** బాపట్ల జిల్లా చీరాల మండలం పాత చీరాలకు చెందిన చేపల వ్యాపారి తన కలను నెరవేర్చుకున్నారు. తాను దాచుకున్న రూ.3 లక్షల విలువైన రూ.10 నాణేలతో బుల్లెట్ బండి కొనుగోలు చేశారు. మొత్తానికి తన చిన్ననాటి కలను నెరవేర్చుకున్నారు. తన భార్యత కలిసి కొత్త బుల్లెట్ బైకపై అలా ఓ జాలీ ట్రిప్‌కు వెళ్లారు.

ప్రతి మధ్యతరగతి వ్యక్తికి బుల్లెట్ బండి ఒక ఎమోషన్. రూపాయి, రూపాయి పోగేసుకుని ఎలాగైనా బండి కొనుగోలు చేయాలని ఆశపడతారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే అనుకున్న లక్ష్యాన్ని అందుకుంటారు. ఓ చేపల వ్యాపారి కూడా బుల్లెట్ బండి కొనుక్కోవాలని టార్గెట్ పెట్టుకున్నాడు. అయితే మనోడు కాస్త



వెరైటీగా ఆలోచించాడు. రూ.10 నాణేలను పోగేసి బండి కొనుగోలు చేయాలని భావించాడు.. చివరికి అనుకున్న అమౌంట్ కూడా జమ అయ్యాయి. కానీ ఎన్ని షోరూమ్‌లకు వెళ్లినా రూ.10 నాణేలు తీసుకోవడం లేదు.. చివరికి ఓ షోరూమ్ మాత్రం ఆ రూ.10 నాణేలను తీసుకుని బుల్లెట్ బైక్ ఇచ్చింది. బాపట్ల జిల్లా చీరాల మండలం పాత చీరాలకు చెందిన రాసాని రాఘవ చేపల వ్యాపారం చేస్తుంటారు. రాఘవకు బుల్లెట్ కొనుక్కోవాలన కోరిక ఉండేది. ఈ క్రమంలో చాలా కాలంగా రూ.10 నాణేలను దాచి రూ.3 లక్షల వరకు జమ చేశారు. ఆ రూ.10 నాణేలతో బుల్లెట్ కొనుగోలు చేయడానికి షోరూంలకు వెళ్తే చాలా మంది నిరాకరించారు. రాఘవ రూ.10 నాణేలను తీసుకెళ్లడాన్ని చూసి అందరూ అవాక్కయ్యారు. చివరికి తన స్నేహితుల సాయంతో ఒంగోలులోని ఓ షోరూమ్‌కు వెళ్లారు.. అక్కడ సిబ్బంది ఒప్పుకుని రూ.10 నాణేలను తీసుకుని బండి ఇచ్చారు. రాఘవకు నాలుగు రోజుల క్రితం బుల్లెట్ బండిని డెలివరీ ఇచ్చారు. రాఘవ తన భార్య శ్రీలక్ష్మితో కలిసి కొత్త బైక్‌పై అలా రైడ్‌కు వెళ్లారు. తన 30 ఏళ్ల కల నెరవేరిందని చెబుతున్నారు రాఘవ. తన చిన్నతనంలో ఊరికి ఎవరైనా బుల్లెట్ బండి తీసుకొస్తే దాన్ని అదో విచిత్రంగా చూసేవారన్నారు. తన చిన్నతనంలోనే బుల్లెట్ కొనాలని నిర్ణయించుకున్నట్లు చెప్పుకొచ్చారు. రూ.3 లక్షలు మొత్తం 10 నాణేలను జమ చేశానన్నారు. కొన్ని షోరూమ్‌లలోరూ.10 నాణేలు తీసుకోవడానికి నిరాకరించాని చెప్పుకొచ్చారు. తన స్నేహితుల సాయంతో తన కల నెరవేరిందన్నారు. గతంలో కూడా కొందరు నాణేలు తీసుకెళ్లి బైకులు, కార్లు కొనుగోలు చేసిన ఘటనలు చాలా చూశాం.. అయితే ఇప్పుడు ఏపీలోని బాపట్ల జిల్లా చీరాలలో జరిగిన ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

## ఏపీలోని ఆలయాల్లో ఈవో పోస్టుల భర్తీ..: మంత్రి ఆనం కీలక ప్రకటన




**అమరావతి:** రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. కాణిపాక శ్రీవరసిద్ధి వినాయక స్వామి క్షేత్రంలో కొత్తగా నిర్మించిన వసతి గదుల్ని ప్రారంభించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మరో 116 ఆలయాలకు విస్తరిస్తామన్నారు. రాష్ట్రంలోని వివిధ ఆలయాల్లో ఖాళీగా ఉన్న 106 ఈవో పోస్టులను ఏపీపీఎస్ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఆ ంధ్రప్రదేశ్ ఆలయాల్లో ఈవో పోస్టుల్ని భర్తీ చేస్తామని ప్రకటించారు దేవాదాశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ఏపీపీఎస్సీ ద్వారా మొత్తం106 పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఆలయ ఉద్యోగుల వేతనాల మంజూరుపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోనుంద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 980 ఆలయాలకు కొత్త పాలకమండళ్లను నియమించామని.. మరో 438 ఆలయాలకు త్వరలో నియమిస్తామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 52 ఆలయాల్లో అన్నప్రసాద వితరణ చేస్తున్నారని.. రాబోయే రోజుల్లో మరో 116 ఆలయాలకు విస్తరించడానికి చర్యలు తీసుకుంటు న్నామ న్నారు. టీటీడీ భక్తులకు జారీ చేసే శ్రీవాణి టికెట్ల జారీలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదన్నారు ఆనం.. కొంతమంది పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో తిరుమలతో పాటుగా ప్రముఖ ఆలయాల్లో ఉండదన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




హైదరాబాద్ : మలేషియా తెలంగాణ అసోసియేషన్ , బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 న కౌలాలంపూర్‌లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు పాల్గొంటున్న కార్యక్రమ బ్రోచర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి ఆవిష్కరి ంచారు. తెలంగాణ సమాచారంఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్ పేరును గుర్తు చేసుకుం టున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటు రెండున్నర ఏండ్లుగా కనిపిస్తుందని వెల్లడిం చారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోతుందని, కేసీఆర్ ఇచ్చిన పథకాలనూ ఇవ్వలేక పోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.అమెరికా దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో గతంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డల్లాస్‌లో జరిగాయని వివరించారు. దేశంలో బీజేపీ పాలనలో చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు చేస్తున్న నిందితులను పట్టుకునే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ త్వరంలో ప్రారంభమవుతుందని, రైతులకు విత్తనాలు ,ఎరువులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాత గురువు, చీకటి గురువు చెప్పినట్లు రైతులను వ్యవసాయానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు .రైతాంగాన్ని ముంచి వ్యవసాయ సబ్సిడీలు దోచుకోవాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏం జరిగిన ట్వీట్ చేసే రాహుల్ గాంధీ తెలంగాణలో మైనర్ బాలిక ఘటన పై ఎందుకు ట్వీట్ చేయ లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు , మహిళలకు శ్రీరామ రక్ష అని అన్నారు.

## స్ట్రీట్ వెండర్ల ఉపాధిపై మున్సిపల్ పంజా.. చిరు దుకాణాలను ధ్వంసం చేసిన అధికారులు



కొండాపూర్ : పేదల బతుకులను జేసీబీ లతో తొక్కించారు. రోజు వారిగా వీధి వ్యాపారం చేసుకునే స్ట్రీట్ వెండర్ల ఉపాధిని కర్కశంగా ధ్వంసం చేశారు. మియాపూర్ సర్కిల్ పరిధి చందానగర్‌లోని సరస్వతి విద్యా మందిర నుంచి పీజేఆర్ స్టేడియం వెళ్లే మార్గంలో స్ట్రీట్ వెండర్స్ డబ్బాలను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా టౌన్ ప్లానింగ్ అధి కారులు తమ సిబ్బందితో కలిసి తుక్కు తుక్కుగా చేశారు .పేదల బతుకులను రోడ్డుపాలు చేశా రంటూ, తమకు న్యాయం చేయాలని మియా పూర్ సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖకు వినతి పత్రం అందజేశారు. తమ ఉపాధిని కూల్చి, కుటుంబాలను రోడ్డు పైకి లాగిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ సర్కార్ : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



నల్లగొండ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరోపించారు. నల్లగొండ జిల్లా హాలియా పట్టణంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసు పత్రిని శుక్రవారం ఆయన పరిశీలి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో పూర్తయిన హాస్పిటల్‌ను కూడా ప్రారంభించలేని అసమర్థ ప్రభుత్వమని విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిధులు మంజూరై పనులు 30 పడకల ఆసుపత్రి ప్రారం భించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.హాస్పిటల్ ప్రారంభమైతే వైద్యం చేయించుకోవడానికి రోజుకు వందలాదిగా రోగులు వచ్చే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. 30 పడకల సౌకర్యం అందుబాటులోకి తీసు కొని రాకపోవడంతో చుట్టుపక్కల ఐదు మం డలాల ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభు త్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆరోపి ంచారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన హాస్పి టల్‌కు కేసీఆర్ పేరు ఉంటుందనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభోత్సవం చేయడం లేదని విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే ఒక్కసారి కూడా హాస్పిటల్‌ను సందర్శించిన పాపాన పోలేదని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారని వెల్లడించారు.తక్షణమే 10, 15 రోజుల్లో హాస్పిటల్‌ను ప్రజలకు అంకితం చేయాలని, డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజేందర్రెడ్డి, రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, కర్ణ నర్సిరెడ్డి , బీఆర్ఎస్ హాలియా పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాక్రోచ్ జనతా పార్టీ తెలంగాణ సీఎం అభ్యర్థి నేనే'.. మేనిఫేస్టో విడుదల చేసిన యువకుడు

హైదరాబాద్ :'తానే తెలంగాణ కాక్రోచ్ జనతా పార్టీ సీఎం అభ్యర్థిని అంటూ ఓ యువకుడు రిలీజ్ చేసిన వీడియో వైరల్ అవుతోంది. ఇందులో తన మే నిఫేస్టోను వెల్లడించిన ఆ యువకుడు.. హైద రాబాద్‌లో చెట్ల నరికివేతను ఆపడం.. నింది తులకు వీఐపీ ట్రీట్‌మెంట్ రద్దు చేయడం.. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్లు.. నిరుద్యోగులకు కనీస వేతనాలతో ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చాడు. రైతులకు కనీస మద్దతు ధర.. ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని తేల్చి చెప్పాడు.దేశంలో కాక్రోచ్ జనతా పార్టీ సృష్టిస్తున్న ప్రభ ంజనం మనం చూస్తూనే ఉన్నాం. కొందరు నిరుద్యోగులను ఉద్దేశించి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్.. కాక్రోచ్ (బొద్దింకలు) అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అభిజీత్ దీప్కే అనే యువకుడు సోషల్ మీడి యాలో ప్రారంభించిన ఈ పార్టీ.. కొన్ని రోజుల్లోనే ఒక్క ఇన్‌స్టాగ్రామ్‌లోనే 20 మిలి యన్లకు పైగా ఫాలోవర్లను సాధించి సంచలనం రేపింది. ఈ నేపథ్యంలోనే అన్ని రాష్ట్రా ల్లోనూ యువత కాక్రోచ్ జనతా పార్టీలో చేరిపోతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ యువకుడు తెలంగాణ కాక్రోచ్ జనతా పార్టీ అధ్యక్షుడిని అంటూ ఒక వీడియో విడుదల చేయడం గమనార్హం.ఇర్ఫాన్ అనే వ్యక్తి హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ ముందు నిలబడి ఒక వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేశాడు. అందులో తన పేరు ఇర్ఫాన్ అని.. తాను కాక్రోచ్ జనతా పార్టీ తరఫున తానే తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థిని అని ప్రకటిం చుకున్నాడు. ఈ సందర్భంగా తన మేనిఫేస్టోను కూడా అతడు వెల్లడించడం విశేషం. హైదరాబాద్ నగరంలోని కేబీఆర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో చెట్ల నరికివేతను




తక్షణమే ఆపేస్తానని స్పష్టం చేశాడు. అవి కేవలం చెట్లు మాత్రమే కాదని హైదరాబాద్‌కు ఆక్సిజన్ అని పేర్కొన్నాడు. కొత్త ఫ్లైఓవర్ల కోసం చెట్లను నరికివేయకుండా ప్రజా రవాణాను మెరుగుపరచనున్నట్లు తెలిపాడు. మెట్రోను విస్తరించి, బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు తెలిపాడు. ప్రతీ ఒక్కరు కారును కొనుగోలు చేసే అంత శక్తిని కలిగి ఉండరని చెప్పాడు.అంతేకాకుండా రేప్ కేసుల విషయంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడం, ఎవరైనా సరే వీఐపీ ట్రీట్‌మెంట్ ఇవ్వకపోవడం, ఎవరికీ రాజకీయ పరమైన రక్షణ ఉండదని తేల్చి చెప్పాడు. నిందితుడిని నిందితుడిగానే చూస్తామని తెలిపాడు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోకుండా.. ఒకేసారి గ్రూప్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించాడు. ఏళ్ల తరబడి పరీక్షలకు ప్రిపేర్ కావడం, పరీక్షలు రాయడం ఉండదని వివరించాడు. రాష్ట్ర ప్రభుత్వం రూ.8 వేల కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను విడుదల చేయడం లేదని.. ఇది ఆలస్యం కాదని.. విద్యార్థులను మోసం చేయడమని ఆరోపించాడు. దీనివల్ల విద్యార్థులు చదువు పూర్తైనా సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.తాము అధికారంలోకి వస్తే ప్రతీ ఒక్క రూపాయికీ ఆడిటింగ్ చేస్తామని.. ఎలాంటి అవినీతికి తావు ఉండదని స్పష్టం చేశాడు.

# తెలంగాణలో భారీగా ఉద్యోగాల భర్తీ.. ఏకంగా 15,982 పోస్టులు, మహిళలకు మాత్రమే ఛాన్స్

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీలలో భఆరీగా ఉద్యో గాలను భర్తీ చేయనుంది. ఈ మేరకు అంగన ్వాడీలలో ఉన్న ఖాళీల వివరాలను సేకరిం చా రు.. 2025-2026నాటికి ఉన్న ఖాళీలతో ఈ ఏడాదిలోనే ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మొత్తం 15,982 పోస్టుల్ని భర్తీ చేయనుంది ప్రభుత్వం. అంతేకాదు అంగ న్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్యుత్ కనెక్ష న్లు, వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్లు నిర్మిం చనున్నారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులైన మహిళలకు ముఖ్యగమనిక.. త్వరలోనే భారీగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభంకానుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో భారీగా ఉద్యోగలను భర్తీ చేయనున్నారు.. మొత్తం 15,982 పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు జరుగుతోంది. కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ పోస్టుల భర్తీకి ఈ ఏడాదిలోనే నోటిఫికేషన్ జారీ చేయనునున్నారు.అంగన్‌వాడీలలో కొంత మందికి ప్రమోషన్లు, మరికొందరు రిటైర్ అవుతున్నారు. ఈ మేరకు 2025-2026నాటికి ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుం టున్నారు.2025-26 ఏడాది నాటికి పదోన్నతులు, పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీలను పరిగణనలోకి తీసుకున్నారు. కొత్తగా ఏర్పడిన 708 ఉద్యోగాలను కూడా కలిపి 15,982 పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటిలో హెల్పర్స్ పోస్టులు 12,882 ఉన్నాయి.. టీచర్ పోస్టులు 3,100 ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,781 అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటే.. సుమారు 71,562 మంది పనిచేస్తున్నారు. వీరిలో టీచర్లు, వర్కర్లు ఉన్నారు.. అంగ న్వాడీలలో గత మూడేళ్లుగా పదవీ విరమణ, సిబ్బందికి సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు వచ్చాయి. కొంతమందికి వేరే శాఖలలో శాశ్వత ఉద్యోగాలు రావడంతో ఖాళీలు వచ్చాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో 22.33శాతం పోస్టులు ఖాళీ అయ్యాయి.త్వరలో శిశు సంక్షేమ శాఖ విద్యా ర్హతలు, నియామక విధానంపై క్లారిటీ ఇవ్వనుంది. ముందుగా అంగన్‌వాడీలలో కొత్త నియామక విధానానికి ఆమోదం తెలిపి.. ఆ తర్వాత జిల్లాల వారీగా నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు. అంగన్‌వాడీల్లో ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటుగా 9వేల కేంద్రాలకు కరెంట్ కనెక్షన్లు, 7,700 వేల కేంద్రాలకు మరుగుదొడ్డి, మరో 5 ఆర్వో ప్లాంట్లు, చేస్తారు.

## గంగారం గ్రామంలో కొనుగోలు కేంద్రం మాయం..!



నెన్నెల : ప్రతి యేటా కొనుగోలు కేంద్రం నడుస్తుందన్న నమ్మకంతో రైతులు ధాన్యాన్ని రోడ్డుకు ఇరువైపులా ఆరబెట్టారు. అయితే ఇరువై రోజులు దాటినా ఇప్పటి వరకు ఆ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదు. తీరా అధికారులను అడిగితే అక్కడ కేంద్రం ఎత్తి వేసినట్లు తెలియడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గంగారం గ్రామంలో రైతులు కొనుగోలు కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ దాదాపు 30 లారీల ధాన్యం ఉంటుంది. పీఏసీఎస్ ద్వారా ప్రతి యేటా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తారు. కానీ ఈ యాసంగి పంటకు కేంద్రాన్ని ఎత్తి వేశారు.కేంద్రం ఎప్పటి లాగే ఏర్పాటు చేస్తారని రైతులు తమ పంటను నూర్పిడి చేసి రోడ్ల పక్కన అరపోశారు. మూడు వారాలుగా ఎవరు అక్కడికి వచ్చి చుసిన వారు లేక పోవడం తో రైతులకు అనుమానం వచ్చి అధికారులను సంప్రదించారు. ధాన్యం ఎందుకు కొనుగోలు చేయడం లేదని అడిగితే కేంద్రం ఏర్పాటు కు అనుమతి లేదన్న సమాధానం చెప్పారు. వర్షం వస్తే ఇక ధాన్యం చేతికి రాదని ఇప్పటికే ధాన్యం ఎండలకు ఎండి పోయిందని రైతులు దిగులు చెందుతున్నారు. గురువారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య రైతులను పరామర్శి ంచారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాట్లు చేసి రైతుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## అరటి తోటలో అగ్ని ప్రమాదం.. రూ.10 లక్షల ఆస్తి నష్టం



జయశంకర్ భూపాలపల్లి, మే 22: చిట్యాల మండలం రామచంద్రాపురంలో అగ్ని ప్రమా౦ం సంభవించింది. 11ఖఎ విద్యుత్ వైర్లు తగిలి షార్ట్ సర్క్యూట్‌తో అరటి తోటలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు వ్యాపించి పంట మొత్తం దగ్ధమైంది. అగ్ని ప్రమాదం రైతు కుటుంబాన్ని రోడ్డున పడేసింది. ?సిరిపురం కుమారస్వామి అనే రైతుకు చెందిన 4 ఎకరాల అరటి తోట అగ్నికి ఆహుతైంది. దాదాపు రూ.10 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. చేతికి వచ్చే దశలో ఉన్న పంట కాలిపోవడంతో రైతు కన్నీరుమున్నీరవుతున్న పరిస్థితి. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

# తెలంగాణలో తొలి గ్లాస్ బ్రిడ్జి.. ఎక్కడో తెలుసా, హార్ట్ సింబల్‌లా చూడటానికి భలే ఉంది!


సిద్దిపేట : తెలంగాణలో తొలి గ్లాస్ బ్రిడ్జి సిద్ధమవుతోంది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని చెరువులో దీని ని ఏర్పాటు చేస్తున్నారు. లవ్ సింబల్ ఆకా రంలో చూడటానికి బావుంది.. ఈ బ్రిడ్జి పను లు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. అయినా సరే జనాలు ఈ బ్రిడ్జిని చూడటానికి తరలి వస్తున్నారు. అన్ని కుదిరితే రెండు, మూడు నెలల్లో ప్రారంభించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ గ్లాస్ బ్రిడ్జి దగ్గర ప్రజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నా రు. తెల ంగాణలో తొలి గ్లాస్ బ్రిడ్జి రూపుది ద్దుకుంటోంది. రవాణా మంత్రి పొన్నం ప్రభా కర్ ప్రాతినిధ్యం వహిస్తున్న



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో కాకతీయుల కాలం నాటి ఎల్లమ్మ చెరువులో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్లమ్మ చెరువు సుందరీకరణ చేపట్టగా.. ఈ గ్లాస్ బ్రిడ్జిని రూ.4.22 కోట్లతో 5 అడుగుల వెడల్పు, 150 మీటర్ల పొడవుతో లవ్ సింబల్ (హృదయాకారం) ఆకారంలో రూపొంది స్తున్నారు. మరో నెల రోజుల్లో ఈ గ్లాస్ బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొ స్తామం టున్నారు అధికారులు. చెరువులో ఏర్పాటు చేస్తున్నది తొలి గ్లాస్ బ్రిడ్జి కావ డంతో.. స్థానికులు పనులు పూర్తి కాకముందే చూడటానికి రోజూ వస్తున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువులో ఏర్పాటవుతున్న గ్లాస్ బ్రిడ్జి (గాజు వంతెన) పర్యాటకులను విశేషంగా ఆకర్షి ంచేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ బ్రిడ్జిని లేటెస్ట్ టెక్నాలజీతో హృదమం ఆకృతిలో డిజైన్ చేస్తున్నారు. తెలంగాణలో ఏర్పాటవుతున్న తొలి గ్లాస్ బ్రిడ్జి కూడా ఇదే.. ఇక ఈ ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేశారు. ఈ చెరువు దగ్గర కేవలం గ్లాస్ బ్రిడ్జికే పరిమితం చేయకుండా వినోద కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నారు. బత ుకమ్మ ఘాట్, గార్డెన్స్, గ్రీనరీ, ఫిట్‌నెస్ కోసం అవరసమైన వాకింగ్ ట్రాక్, లైటింగ్, ఫోటో, సెల్ఫీ పాయింట్లు కూడా అందుబాటులోకి వస్తాయి.బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణలో ఈ గ్లాస్ బ్రిడ్జి పనులు జరు గుతున్నాయి. ప్రస్తుతం ఈ వంతెన నిర్మాణం చివరి దశకు చేరుకుందని మున్సిపల్ అధి కారులు చెబుతున్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని అత్తారింటికి నిప్పుపెట్టిన భర్త..

సంగారెడ్డి: భార్య కాపురానికి రావడం లేదని భర్త దారుణానికి ఒడిగట్టాడు. ఏకంగా అత్తారింటికి నిప్పుపెట్టి భార్య, అత్తమామలు, పిల్లలను సజీవ దహనం చేసేందుకు యత్నించాడు. ఈ ఘటన హత్నూర మండలం దౌలాపూర్‌లో చోటుచేసుకుంది. ఈ నెల 14న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 2018లో మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్‌పూర్‌కు చెందిన నాగరాజుకు దౌలాపూర్ గ్రామానికి చెందిన లావణ్యతో వివాహం జరిగింది.
కొన్నేళ్ల పాటు నాగరాజు, లావణ్యల దాంపత్య జీవితం అన్యోన్యంగా సాగింది. ఈ మేరకు వారికి ఇద్దరు పిల్లలు జన్మించారు. ఆ తర్వాత మద్యానికి బానిసైన నాగరాజు అదనపు కట్నం కోసం భార్యను వేధించడం ప్రారంభించాడు. దీంతో కొన్ని నెలల క్రితం లావణ్య ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. ఆమెకు పలుమార్లు ఫోన్ చేసిన నాగరాజు.. కాపురానికి రావాలని, లేకపోతే చంపేస్తానని బెదిరింపులకు దిగాడు. భార్య తన మాట వినకపోవడంతో ఈ నెల 14న అర్ధరాత్రి దౌలాపూర్ గ్రామానికి వెళ్లిన నాగరాజు.. బయట నుంచి అత్తారింటి తలుపులకు గడియ పెట్టాడు. అనంతరం ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు.తర్వాత భార్యకు వీడియో కాల్ చేసి నిప్పుపెట్టిన విషయాన్ని తెలిపాడు. దీంతో ఇంట్లో ఉన్న భార్య, అత్తమామలు, ఇద్దరు




పిల్లలు భయాందోళనలకు గురయ్యారు. ఇల్లు మంటల్లో కాలిపోతుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే మంటలను అదుపు చేశారు. లోపల ఉన్నవారిని రక్షించారు. ఘటనపై కేసు నమోదు చేసిన హత్నూర పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విచారణలో నాగరాజే నిప్పంటిం చినట్లు నిర్ధారణ అయింది. నిందితుడు నాగరాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది.

## రూ.25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ విద్యుత్ ఏడీఈ



మెదక్ : మెదక్ జిల్లా నర్సాపూర్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ముద్దం రమణారెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలో చేపట్టిన కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన రూ. 3 లక్షల 13,882 బిల్లుల మంజూరికి ఏడీఈ రూ.25 వేలు లంచంగా డిమాండ్ చేశారు.దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం మధ్యాహ్నం కార్యాలయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఏడీఈ వద్ద రూ. 25 వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, హైదరాబాద్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని ఏసీబీ అధికారులు వివరించారు.

# మూడు మ్యాచ్‌లు.. నాలుగు జట్లు.. ఒక బెర్త్.. ప్లేఆఫ్స్ చేరే చివరి జట్టేది

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరాయి. మిగిలిన ఒక్క బెర్త్ కోసం నాలుగు జట్లు పోటీ పడుతున్నాయి. అయితే మిగిలింది 3 మ్యాచ్‌లు మాత్రమే. ఈ నాలుగు జట్లలోనూ రాజస్థాన్ రాయల్స్‌కు ప్లేఆఫ్స్ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ జట్టు మాత్రమే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా టాప్-4లో చోటు దక్కించుకోగలదు. మిగతా మూడు జట్లలో రెండు గెలిచినా ఇతర జట్ల సమీకరణాలు కీలకం అవుతాయి.

ఐపీఎల్ 2026లో ఇప్పటికే మూడు జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా.. చివరి స్థానం కోసం నాలుగు జట్లు పోటీ పడుతున్నాయి. లీగ్ దశలో మరో మూడు మ్యాచ్‌లే (సన్‌రైజర్స్ జం బెంగళూరు మ్యాచ్ మినహాయిస్తే) మిగిలి ఉన్నాయి. ఈ మూడు మ్యాచ్‌ల్లో ఎవరు గెలుస్తారు..? ప్లేఆఫ్స్‌కు ఎవరు అర్హత సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతోపాటు గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. గురువారం రాత్రి గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 89 పరుగుల తేడాతో ఓడిన చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. దీంతో మిగిలిన ఏకైక బెర్త్ కోసం రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పోటీలో ఉన్నాయి. ఈ నాలుగు జట్లలో ప్లేఆఫ్స్ చేరడానికి ఏ జట్టు ఏం చేయాలో చూద్దాం.రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్ చేరడానికి ఎక్కువ అవకాశాలు ఉన్న జట్టు రాజస్థాన్ రాయల్స్. ఇప్పటి వరకూ 13 మ్యాచ్‌లు ఆడిన రాజస్థాన్ 7 విజయాలతో 14 పాయింట్లు సాధించింది. ఆదివారం మధ్యాహ్నం ముంబై ఇండియన్స్‌పై గెలిస్తే చాలు 16 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ ముంబై ఇండియన్స్ చేతుల్లో ఓడినా ప్లేఆఫ్స్‌కు చేరాలంటే మాత్రం.. లక్నో చేతిలో పంజాబ్ కింగ్స్ ఓడిపోవాలి. అలాగే ఢిల్లీ చేతిలో కోల్‌కతా తక్కువ తేడాతో ఓడిపోవాలి. అయితే రాజస్థాన్ నెట్ రన్ రేట్ (o0.083) కూడా చాలా తక్కువగా ఉంది. కాబట్టి ముంబై చేతిలో ఓడినా తక్కువ మార్జిన్‌తో ఓడాలి.

పంజాబ్ కింగ్స్:ఈ సీజన్‌ను అద్భుతమైన విజయాలతో ఆరంభించిన పంజాబ్ కింగ్స్.. ఆ తర్వాత వరుస ఓటములతో ప్లేఆఫ్స్ చేరే అవకాశాలను కష్టతరంగా మార్చుకుంది. శనివారం



లక్నోతో జరిగే మ్యాచ్‌లో పంజాబ్ గెలిచి తీరాలి. అప్పుడు పంజాబ్ ఖాతాలో 15 పాయింట్లు చేరతాయి. అంతే కాకుండా రాజస్థాన్ రాయల్స్‌ను ముంబై ఇండియన్స్ ఓడించాలి. అయినా సరే పంజాబ్ ప్లేఆఫ్స్ చేరుతుందని చెప్పలేం. ఎందుకంటే చివరి లీగ్ మ్యాచ్‌లో కోల్‌కతా గనుక ఢిల్లీపై ఘన విజయం సాధిస్తే 15 పాయింట్లతోపాటు మెరుగైన నెట్ రన్ రేట్ సాయంతో ప్లేఆఫ్స్ చేరుకుంటుంది. ఈ పరిస్థితి రావొద్దంటే లక్నోపై పంజాబ్ కూడా ఘన విజయం సాధించాలి. ముంబై చేతిలో రాజస్థాన్ ఓడిపోయి.. మిగతా రెండు మ్యాచ్‌లు రద్దయినా సరే పంజాబ్ ప్లేఆఫ్స్ చేరుకుంటుంది. కానీ రెండు మ్యాచ్‌లు రద్దవడానికి అవకాశాలు చాలా తక్కువ.కోల్‌కతా నైట్ రైడర్స్:ఐపీఎల్ 2026ను వరుస ఓటములతో ప్రారంభించిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. తొలి 6 మ్యాచ్‌ల్లో పంజాబ్‌తో మ్యాచ్ రద్దవడం మినహా అన్నింట్లో ఓడిన నైట్ రైడర్స్.. తర్వాతి 7 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు నమోదు చేసింది. ప్రస్తుతం ఈ జట్టు ఖాతాలోనూ పంజాబ్‌లాగే 13 పాయింట్లు ఉన్నాయి. కానీ నెట్ రన్ రేట్ (o0.011) తక్కువగా ఉంది. కోల్‌కతా టాప్-4లో నిలవాలంటే.. ముంబై చేతిలో రాజస్థాన్, లక్నో చేతిలో పంజాబ్ ఓడిపోవాలి. పంజాబ్ గెలిచినా తక్కువ తేడాతో గెలిచి, ఢిల్లీపై కోల్‌కతా భారీ తేడాతో గెలవాలి. అప్పుడు పాయింట్లు సమమైనా సరే మెరుగైన నెట్ రన్ రేట్ సాయంతో ప్లేఆఫ్స్ చేరుతుంది.

ఢిల్లీ క్యాపిటల్స్:ఢిల్లీ జట్టు గణాంకాల ప్రకారం ప్లేఆఫ్స్ రేసులో ఉంది. కానీ టాప్-4లో నిలవడం చాలా కష్టం. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న నాలుగు జట్లలో ఢిల్లీ నెట్ రన్ రేట్ (-0.871) చాలా దారుణంగా ఉంది. ఢిల్లీ ప్లేఆఫ్స్ చేరాలంటే.. కోల్‌కతాపై రీసౌండ్ విక్టరీ సాధించాలి. రాజస్థాన్ రాయల్స్‌ను ముంబై ఇండియన్స్ చిత్తు చిత్తుగా ఓడించాలి. అలాగే పంజాబ్ కింగ్స్‌ను లక్నో ఓడించాలి. అప్పుడే ఢిల్లీ టాప్-4లో ఒకటిగా నిలుస్తుంది.

# ఆర్సీబీతో అమీతుమీ.. ఇలా గెలిస్తేనే క్వాలిఫయర్ 1లో సన్‌రైజర్స్..

పంతొమ్మిదో సీజన్‌లో బ్యాటర్ల విధ్వంసానికి, బౌలర్ల సంచలన ప్రదర్శన తోడవ్వగా ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్ హైదరాబాద్ క్వాలిఫయర్ 1 ఆడేందుకు పోటీ పడుతోంది. సొంతగడ్డపై జరుగుతున్న చివరి లీగ్ మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కమిన్స్ సేన ఢీ కొడుతోంది. ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిస్తే 18 పాయింట్లతో రెండో స్థానానికి దూసుకెళ్లడం ఖాయం. దాంతో.. ఉప్పల్ స్టేడియంలో ఆర్సీబీని చిత్తు చేసి.. ఆరంభ పోరులో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆరెంజ్ ఆర్మీ పట్టుదలతో ఉంది.ప్రస్తుతం ఆర్సీబీ 9 విజయాలు 18 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. చెన్నై సూపర్ కింగ్స్‌ను 89 పరుగుల తేడాతో చిత్తు చేసిన గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లతో రెండో ర్యాంకులో పాగా వేసింది. 16 పాయింట్లతో మూడులో కొనసాగుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ చివరి లీగ్ మ్యాచ్‌లో బెంగళూరుతో తలపడుతోంది. ఉప్పల్ స్టేడియంలో ఈ సీజన్‌లో వరుసగా ఐదు మ్యాచుల్లో



గెలుపొందిన ఆరెంజ్ ఆర్మీ అదే ఉత్సాహంతో ఆర్సీబీకి చెక్ పెట్టాలని భావిస్తోంది.

88 పరుగుల తేడాతోసన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్-2లోకి దూసుకెళ్లాలంటే ఈ మ్యాచ్‌లో గెలిస్తే సరిపోదు.. పరుగుల అంతరం భారీగా ఉండాలి. అంటే.. తొలుత బ్యాటింగ్ చేసి 220 కొడితే ఆర్సీబీని 88 పరుగుల తేడాతో ఓడించాలి. ఒకవేళ రెండొందలు కొడితే 87 పరుగుల తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్‌ను చిత్తు చేయాలి. అదే ఛేజింగ్ విషయానికొస్తే.. 150 పరుగుల లక్ష్యాన్ని 11.1 ఓవర్లలో లేదా 11.3 ఓవరల్లో అందుకోవాలి. అప్పుడే రన్‌రేటు(o0.695)లో గుజరాత్‌ను, ఆర్సీబీని వెనక్కి నెట్టేసి సన్‌రైజర్స్ ముందుకెళ్తుంది.

# సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు జరిమానా



చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ జరిమానా పడింది. గుజరాత్ టైటాన్స్‌తో గురువారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఫైన్ పడింది. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జట్టు 89 రన్స్ తేడాతో విజయం సాధించింది. దీంతో అయిదు సార్లు చాంపియన్ అయిన చెన్నై ప్లే ఆఫ్స్‌కు అర్హత కోల్పోయింది. చెన్నై జట్టు రెండో అఫెన్స్‌గా భావిస్తూ .. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద జరిమానా విధించారు. గైక్వాడ్‌కు 24 లక్షల ఫైన్ వేసినట్లు ఐపీఎల్ తన ప్రటకనలో తెలిపింది. చెన్నై జట్టులోని మిగితా సభ్యులకు, ఇంపాక్ట్ ప్లేయర్‌కు కూడా 6 లక్షల జరిమానా లేదా 25 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించనున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో చెప్పింది.ఐదుసార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కథ ఈ యేటి ఐపీఎల్‌లో ముగిసింది. గుజరాత్ టైటాన్స్ ఇచ్చిన ఆఖరి పంచ్‌కు 19వ సీజన్‌లో లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. బ్యాటింగ్, బౌలిం గ్‌లో తేలిపోయిన చెన్నై జట్టు గురువారం జరిగిన తమ ఆఖరి మ్యాచ్‌లో 89 పరుగుల తేడాతో టైటాన్స్ చేతిలో చిత్తయింది. దాంతో సాంకేతికంగా మాత్రమే రేసులో ఉన్న చెన్నై ఆశలు పూర్తిగా ఆవిరయ్యాయి. మరోవైపు వరుసగా ఐదు విజయాల తర్వాత గత పోరులో కోల్‌కతా చేతిలో ఓడిన టైటాన్స్.. సీఎస్కేపై భారీ విజయంతో రెండో స్థానాన్ని పదిలం చేసుకుంది.తొలుత సాయి సుదర్శన్ (53 బంతుల్లో 7ఫోర్లు, 4సిక్సర్లతో 84), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (37 బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లతో 64), బట్లర్(27 బంతుల్లో 5ఫోర్లు, 4సిక్సర్లతో 57 నాటౌట్), అర్ధసెంచరీలతో గుజరాత్ 20 ఓవర్లలో 229/4 స్కోరు చేసింది. అనంతరం మహ్మద్ సిరాజ్ (3/26), రబాడ (3/32), రషీద్ ఖాన్ (3/18) బౌలింగ్ దెబ్బకు సీఎస్కే 13.4 ఓవర్లలో 140 రన్స్‌కే ఆలౌటైంది. శివం దూబే (17 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 47) తప్ప మిగతా బ్యాటర్లు నిరాశపరిచారు. సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# సన్‌రైజర్స్ టాప్-2లో నిలవాలంటే.. ఆర్సీబీపై ఎంత తేడాతో గెలవాలంటే?

ఐపీఎల్ 2026లో భాగంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో బెంగళూరుతో ఆర్సీబీ నేడు తలపడనుంది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ భారీ తేడాతో గెలిస్తేనే టాప్-2లో నిలుస్తుంది. లేకపోతే మూడో స్థానంతో సరిపెట్టుకొని ప్లేఆఫ్స్‌లో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది.

ఐపీఎల్ 2026లో భాగంగా నేడు (శుక్రవారం) సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఈ రెండు జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ఆర్సీబీ పాయింట్ల పట్టికలోనూ అగ్రస్థానంలో ఉంది. కాబట్టి బెంగళూరుకు ఇది పెద్దగా ప్రాధాన్యం లేని మ్యాచ్. కానీ సన్‌రైజర్స్ టాప్-2లో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో గెలవాల్సిందే. అదీ కూడా భారీ తేడాతో విజయం సాధించాల్సి ఉంటుంది. కాబట్టి హైదరాబాద్ వైపు నుంచి చూస్తే ఇది బిగ్ మ్యాచ్.

ఈ సీజన్ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 9 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. అయితే ఆర్సీబీ ఈ లక్ష్?న్ని కేవలం 15.4 ఓవర్లలోనే ఛేధించింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన ఫస్ట్ మ్యాచ్‌లో ఓడిన సన్‌రైజర్స్.. ఇప్పుడు ఉప్పల్ వేదికగా జరగనున్న చివరి లీగ్ మ్యాచ్‌లో ఓడించి ఆర్సీబీపై ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది.గురువారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో చెన్నైను ఓడించిన గుజరాత్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది. గుజరాత్‌ను వెనక్కి నెట్టి సన్‌రైజర్స్ టాప్-2లో నిలవాలంటే.. ఆర్సీబీపై ఘన విజయం సాధించాలి.ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ముందుగా బ్యాటింగ్ చేసి.. 180కిపైగా పరుగులు చేసింది అనుకుంటే.. బెంగళూరుపై 87-89 రన్స్ తేడాతో విజయం సాధించాలి. ఆరెంజ్ ఆర్మీ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 229 రన్స్ చేస్తే.. ఆర్సీబీని 140 రన్స్‌కే పరిమితం చేయాలి.ఒకవేళ సన్‌రైజర్స్ ఛేజింగ్ చేయాల్సి వస్తే.. లక్ష్యం ఎంతైనా సరే 11 ఓవర్లలో ఛేధించాలి. ఒకవేళ ఆర్సీబీ ముందు బ్యాటింగ్ చేసి తక్కువ స్కోరుకే పరిమితమైతే సరే, కానీ 200కుపైగా రన్స్ చేస్తే మాత్రం.. 11 ఓవర్లలో గెలవడం సాధ్యం కాకపోవచ్చు. బెంగళూరుపై ఘనవి జయం సాధించి.. సన్‌రైజర్స్ టాప్-2లో నిలిస్తే అది నిజంగానే గొప్ప విషయం అవుతుంది.

ఒకవేళ ఆర్సీబీ చేతిలో ఓడినా.. లేదా పైన



పేర్కొన్న ఈక్వేషన్ ప్రకారం గెలవలేకపోయినా సన్‌రైజర్స్ టాప్-3తో గ్రూప్ దశను ముగిస్తుంది. అంటే నాలుగో స్థానంలో నిలిచే జట్టుతో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. టాప్-2లో నిలిస్తే.. ప్లేఆఫ్స్‌లో క్వాలిఫైయర్-1లో ఓడినప్పటికీ.. ఫైనల్ చేరడానికి మరో అవకాశం ఉంటుందనే సంగతి తెలిసిందే.హెడ్ టు హెడ్ రికార్డు ఇలా..సన్‌రైజర్స్, రాయల్ ఛాలెంజర్స్ ఇప్పటి వరకూ 27సార్లు ముఖాముఖి తలపడగా.. సన్‌రైజర్స్ 14సార్లు, ఆర్సీబీ 12సార్లు గెలిచాయి. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. కానీ 2023 నుంచి చూస్తే.. బెంగళూరు మూడుసార్లు, హైదరాబాద్ రెండుసార్లు గెలిచాయి. హోం గ్రౌండ్‌లో ఆరెంజ్ ఆర్మీ 6-3 తేడాతో ఆర్సీబీపై పై చేయి సాధించింది.ధర్మశాలలో జరిగిన చివరి మ్యాచ్‌లో కెప్టెన్ రజత్ పాటిదార్ ఆడలేదు. దీంతో జితేష్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. హైదరాబాద్‌తో మ్యాచ్‌లో పాటిదార్ బరిలోకి దిగనున్నాడు.ఎవరెవరు కీలకం..ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్ కోహ్లి, పడిక్కల్ మంచి ఫామ్‌లో ఉండగా.. గత మ్యాచ్‌లో వెంకటేష్ అయ్యర్ చెలరేగాడు. బౌలింగ్‌లో భువనేశ్వర్ కుమార్ అదరగొడుతుండగా.. హేజిల్‌వుడ్ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నాడు. రసిక్ దార్ కూడా రాణిస్తున్నాడు. కృనాల్ పాండ్య రూ పంలో మంచి స్పిన్ ఆల్‌రౌండర్ ఆ జట్టులో ఉన్నాడు.

# గుజరాత్ చేతిలో చిత్తుగా ఓడి.. సన్‌రైజర్స్‌ను దెబ్బకొట్టిన చెన్నై.. రెండుసార్లు ఓడించినందుకు ఓటమితోనే రిటర్న్ గిఫ్ట్..!

ఐపీఎల్ 2026లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించకుండానే చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ నుంచి నిష్క్రమించింది. ఆఖరి మ్యాచ్‌లో గుజరాత్ చేతిలో చిత్తుగా ఓడిపోవడంతో.. ఎక్కడో మిణుకు మిణుకుమంటున్న చెన్నై ప్లేఆఫ్స్ ఆశలు పూర్తిగా అడుగంటాయి. అంతే కాదు చెన్నై దారుణ ఓటమి సన్‌రైజర్స్‌పైనా ప్రభావం చూపుతోంది. ఆరెంజ్ ఆర్మీ టాప్-2తో లీగ్ దశను ముగించడానికి ఉన్న అవకాశాలను చెన్నై పరాజయం దెబ్బతీసింది. సన్‌రైజర్స్ ఇప్పుడు టాప్-2లో నిలవడం అనేది చాలా కష్టంగా మారింది.

ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్థానం ముగిసింది. ఐదు ట్రోఫీలతో లీగ్ చరిత్రలోనే బలమైన జట్లలో ఒకటిగా గుర్తింపు పొందిన చెన్నై.. వరుసగా మూడో సీజన్లోనూ ప్లేఆఫ్స్ చేరడంలో విఫలమైంది. వరుసగా చివరి మూడు మ్యాచ్‌లు ఓడిన సీఎస్కే.. ఈ సీజన్లో టాప్-4లో నిలిచే అవకాశాన్ని కోల్పోయింది. గుజరాత్‌తో మ్యాచ్ గెలిస్తే.. ఇతర జట్ల సమీకరణాల ఆధారంగా ప్లేఆఫ్స్



చేరే అవకాశం ఉందని చెన్నై ఫ్యాన్స్ భావించారు. అయితే ఈ మ్యాచ్‌లోనూ సీఎస్క్ చిత్తుగా ఓడింది. దీంతో ఈ సీజన్‌లో తన ప్రస్థానాన్ని ముగించింది.కీలకమైన మ్యాచ్‌లో చెన్నై టాస్ గెలిచినప్పటికీ ఫలితం లేకపోయింది. గుజరాత్ టైటాన్స్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన చెన్నై బౌలింగ్‌లో తేలిపోయింది. ఓపెనర్లు సాయి సుదర్శన్ (53 బంతుల్లో 84), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (37 బంతుల్లో 64) తొలి వికెట్‌కు 12.2 ఓవర్లలో 125 పరుగులు జోడించారు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన జోస్ బట్లర్ 27 బంతుల్లోనే 57 పరుగులతో అజేయంగా నిలిచాడు. దీంతో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 229 రన్స్ చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై 140 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఆఖర్లో శివమ్ దూబే (17 బంతుల్లో 47) మెరుపులు మెరిపించినప్పటికీ.. భారీ తేడాతో సీఎస్కే పరాజయం పాలైంది. ఈ ఓటమితో చెన్నై టోర్నీ నుంచి నిష్క్రమించింది. అంతే కాదు ఈ సీజన్లో తమపై రెండుసార్లు గెలిచిన సన్‌రైజర్స్‌ను సైతం చెన్నై దెబ్బకొట్టింది.

గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో చెన్నై గెలిస్తే.. ఆఖరి మ్యాచ్‌లో ఆర్సీబీని ఓడిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్-2తో లీగ్ దశను ముగించే అవకాశాలు ఉండేవి. కానీ చెన్నై ఓటమితో దెబ్బకు ఈక్వేషన్ మారిపోయింది. సీఎస్కేపై గెలిచిన గుజరాత్.. 18 పాయింట్లు, o0.695 నెట్ రన్ రేట్‌తో లీగ్ దశను ముగించింది. ప్రస్తుతం ఆ జట్టు రెండో స్థానానికి చేరుకొని, హైదరాబాద్‌ను మూడో ప్లేస్‌కు నెట్టేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 13 మ్యాచ్‌ల్లో 18 పాయింట్లు, o1.065 నెట్ రన్ రేట్‌తో అగ్రస్థానంలో ఉంది.ఇవాళ (శుక్రవారం) ఆర్సీబీతో సన్‌రైజర్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ భారీ తేడాతో గెలిస్తేనే పాయింట్ల పట్టికలో రెండో స్థానంతో లీగ్ దశను ముగిస్తుంది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ముందు బ్యాటింగ్ చేసి 250 పరుగులు చేస్తే.. ఆర్సీబీపై 90 రన్స్ తేడాతో గెలవాలి. ఒకవేళ సన్‌రైజర్స్ రెండోసారి ఛేధించాలి.

# ఫిట్ నెస్ ఉన్నంత వరకు రోహిత్, కోహ్లీ ఆడాలి : కిరణ్ మోరే

ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ ఫామ్, ఫిట్‌నెస్ నిలబెటుకున్నంత కాలం అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడాలని మాజీ భారత మాజీ క్రికెటర్, చీఫ్ సెలెక్టర్ కిరణ్ మోర్ ఆకాంక్షించారు. వారిద్దరిని బలవంతంగా రిటైర్ చేయించే ఆలోచన సరైంది కాదన్నారు. పరుగులు చేస్తున్నంత కాలం వారిని కొనసాగిండచం ఉత్తమం అని పేర్కొన్నారు. గాజియాబాద్‌లో జరుగుతున్న 'బియాండ్ రీచ్ ప్రీమియర్ లీగ్' ట్రయల్స్ సందర్భంగా కిరణ్ మోరే మీడియాతో మాట్లాడారు. రోకోకు ఇప్పటికి విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని గుర్తు చేశారు. వీరిద్దరూ కలసి ఆడటం చూడటానికి ఎంతో బాగుంటుందని చెప్పారు.వీరి రిటైర్మెంట్ పై ఎలాంటి చర్చలు చేయొద్దని సూచించారు. సచిన్ పదవీ విరమణ చేసినప్పుడు నా కళ్లలో నీళ్లు వచ్చాయి. ఈ ఇద్దరూ ఆట నుండి వైదొలిగినప్పుడు కూడా,వారి లోటు తీవ్రంగా బాధిస్తుందన్నారు. ఆ సమయం వచ్చినప్పుడు రిటైర్మెంట్ నిర్ణయాన్ని తీసుకొనే సమర్థత వారికుందన్నారు. భవిష్యత్‌లో వైభవ్ సూర్యవంశీతో భారత్ గొప్ప కీర్తి



లభిస్తుందన్నారు.

కాగా, 311 వన్డే మ్యాచ్‌లలోవిరాట్ 299 ఇన్నింగ్స్‌లలో 58.71 సగటుతో 14,797 పరుగులు సాధించాడు. ఇందులో 54 శతకాలు, 77 అర్ధశతకాలు ఉన్నాయి, అలాగే అతని అత్యధిక స్కోరు 183. గతేడాది13 వన్డేలలో 65.10 సగటుతో 651 పరుగులు సాధించి, మూడు శతకాలు, నాలుగు అర్ధశతకాలు నమోదు చేశాడు. 2026లో, అతను మూడు ఇన్నింగ్స్‌లలో 80.00 సగటుతో, 105కి పైగా స్ట్రైక్ రేట్‌తో 240 పరుగులు చేశాడు.మరోవైపు ఐపీఎల్‌లో కోహ్లీ తన ఆటతీరును అద్భుతమైన స్థాయికి మెరుగు పరుచుకుంటూనే ఉన్నాడు. ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు సగటుతో మొత్తం 542 పరుగులు సాధించాడు.

# పేటీఎంలో బ్లాక్ డీల్.. చేతులు మారిన 86 లక్షల షేర్లు.. విలువ రూ. 960 కోట్లు.. షేరు భారీ పతనం!

భారత స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ఒక దశలో సెన్సెక్స్ 600 పాయింట్లకుపైగా పెరిగినా చివరకు 230 పాయింట్ల లాభంతో ముగిసింది. అయితే ఇదిలా ఉన్నా పేటీఎం షేర్లు మాత్రం భారీగా పతనం అయ్యాయి. ఇంట్రాడేలో 4 శాతానికిపైగా పడిపోయింది. ఇక్కడ స్టాక్ పతనానికి బ్లాక్ డీల్ కారణంగా తెలుస్తోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు చూద్దాం.

స్టాక్ మార్కెట్లలో ఏ స్టాక్ ఎప్పుడు పెరుగుతుందో.. ఏ స్టాక్ ఎప్పుడు పడిపోతుందో ముందుగా ఊహించడం కష్టమే. ఎంతో అనుభవం అవసరం. ఇక్కడ కంపెనీల నుంచి వచ్చే ప్రకటనలు, ఫలితాలు, పెట్టుబడి వ్యూహాలు, ఇతర ఒప్పందాలు వంటివి జాగ్రత్తగా తెలుసు కుంటే కాస్త అంచనా వేయొచ్చు. కొన్ని సార్లు చిన్న చిన్న ప్రకటనలతోనూ షేర్లు భారీ హెచ్చుతగ్గులకు గురవుతుంటాయి. ఇక్కడ షేర్ ధర పెరగొచ్చు లేదా తగ్గొచ్చు. ఫలితాల సమయంలోనూ షేర్లు ఒడుదొడుకులకు లోనవుతుంటాయి. ఇప్పుడు ఇలానే శుక్రవారం



సెషన్‌లో వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ షేర్లు (పేటీఎం) భారీగా పతనం అయ్యాయి. మార్కెట్ లాభాల్లో ఉన్నప్పటికీ ఈ స్టాక్ భారీగా పడిపోయేందుకు కారణం ఉంది.

కిందటి సెషన్‌లో (మే 21, గురువారం) రూ. 1155.60 వద్ద ముగిసిన పేటీఎం షేరు.. శుక్రవారం రోజు స్వల్ప లాభంతో రూ. 1161 వద్ద ఓపెన్ అయింది. అయితే తర్వాత ఒక్కసారిగా పతనమై.. ఇంట్రాడేలో 4 శాతానికిపైగా తగ్గి రూ. 1110 వద్ద సెషన్ కనిష్ఠాన్ని తాకింది. చివరకు 3.74 శాతం నష్టంతో రూ. 1112.40 వద్ద స్థిరపడింది. మార్కెట్ విలువ రూ. 71.32 వేల కోట్లుగా ఉంది.

# ఐపీఎల్‌లో 'ధోనీ స్కామ్'.. అభిమానులను పిచ్చోళ్లను చేసిన సీఎస్కే..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఎంఎస్ ధోనీ ఆటకోసం నిరీక్షించిన అభిమానులకు నిరాశే మిగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించడంతో ధోనీ ఆడుతాడనే ఆశ కూడా ఆవిరైంది. అయితే.. సీజన్ ఆసాంతం మహా భాయ్ ఫిట్‌నెస్‌పై, 'ఇదుగో వస్తుండు.. వచ్చే మ్యాచ్‌లో ఆడే అవకాశముంది' అని అభిమానులను మభ్యపెట్టిన సీఎస్కే యామజమాన్యంపై మాజీ ఆటగాడు క్రిష్ణమాచారి శ్రీకాంత్ మండిపడ్డాడు. పంతొమ్మిదో సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ధోనీ స్కామ్‌కు తెర తీసిందని ఆయన తీవ్రంగా విమర్శించాడు.

లెజెండరీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఒక్కటంటే ఒక్క మ్యాచ్



ఆడలేదు. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ త్వరలోనే ఫిట్‌నెస్ సాధిస్తాడని, లీగ్ దశ చివర్లో ఆడుతాడని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్, కోచ్ చెప్పిన మాటలన్నీ అబద్దాలని అభిమానులు గ్రహించారు. ఈ విషయంపై మాజీ ఆటగాడు కృష్ణమాచారి శ్రీకాంత్ స్పందిస్తూ 'ధోనీ స్కామ్'కు సీఎస్కే తెర తీసిందని విమర్శించాడు.'సీజన్ ఆరంభం నుంచి ధోనీ గురించి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌లు ప్రతిసారి అబద్ధాలు చెబుతూ వచ్చారు. మొదట కాలి గాయంతో ధోనీ బాధపడుతున్నాడని, అతడు త్వరలోనే జట్టుతో కలవాలని కోరుకుంటున్నామని చెప్పారు. ధోనీ తర్వాతి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని చెపాక్‌లో చివరి మ్యాచ్ టాస్ సందర్భంగా గైక్వాడ్ తెలిపాడు. ఆ మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో ధోనీ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను సీఎస్కే తమ ఎక్స్ ఖాతాలో పెట్టింది. దాంతో, తాలా కచ్చితంగా సన్‌రైజర్స్‌తో ఆడుతాడని అభిమానులు గంపెడు ఆశలతో మైదానానికి పోటెత్తారు. కానీ, మళ్లీ వారికి నిరాశే మిగిలింది' అని శ్రీకాంత్ యూట్యూబ్ ఛానెల్లో ఆగ్రహం వ్యక్తం చేశాడు.

నిజాలు చెప్పాల్సిందినిజానికి ధోనీని ఎవరూ మిస్ అవ్వడం లేదని పేర్కొన్న శ్రీకాంత్ దిగ్గజ ఆటగాడి గురించి సరైన సమాచారం ఇవ్వాల్సిన యాజమాన్యం అభిమానుల మనోభావాలతో ఆడుకుందని విమర్శించాడు. 'నిజం చెపాలంటే ధోనీని ఎవరూ మిస్ కావడం లేదు. ధోనీని ఆడించాలని ఎవరూ కోరడం లేదు. ఎందుకంటే ఐపీఎల్‌లో ధోనీ శకం ముగిసింది. ఐపీఎల్ దిగ్గజ ఆటగాళ్లలో ధోనీ ఒకడు. గొప్ప కెప్టెన్ కూడా. కాబట్టి.. చెన్నై యాజమాన్యం అతడి గురించి నిజాలు చెప్పాల్సింది. కానీ, సీజన్ ఆసాంతం రగిలిపోయాడు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# విదేశీ గడ్డపై మన ప్రధానిని జోకర్ చేస్తారా?.. ధ్రువ్ రాఠీపై మండిపడ్డ 'ది ఫ్యామిలీ మ్యాన్' నట



ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి చేసిన ట్వీట్‌పై బాలీవుడ్ నటి, 'ది ఫ్యామిలీ మ్యాన్', 'పాతాల్ లోక్' ఫేమ్ గుల్ పనాగ్ గట్టిగా స్పందించారు. ప్రధాని పదవిని, దేశ గౌరవాన్ని విదేశీ గడ్డపై తక్కువ చేసి మాట్లాడటం సరికాదని ఆమె హితవు పలికారు.
ఇంతకీ ఏం జరిగిందంటే.. ధ్రువ్ రాఠీ తన సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ.. "మోదీ ఎక్కడికి వెళ్లినా అవమానానికి గురికావాలి. ప్రధానమంత్రి అయిన ఈ 12 ఏళ్లలో ఆయన ఒక్క ప్రెస్ కాన్ఫరెన్స్ కూడా పెట్టలేదు. ఒక నాయకుడికి ఉండాల్సిన కనీస పారదర్శకత, జవాబుదారీతనం పాటించడంలో ఆయన విఫలమయ్యారు. యూరప్ దేశాల విదేశీ జర్నలిస్టులు ఆయన ఎక్కడ కనిపించినా నార్వే జర్నలిస్ట్ హెల్లే లింగ్ అడిగినట్లు ప్రశ్నలు అడగాలని నేను కోరుతున్నాను. ప్రజల ముందు జవాబుదారీగా ఉండేలా ఆయనను మరింత ఇబ్బంది పెట్టండి. ఇది భారతదేశ ప్రగతికి మీరు చేసే గొప్ప సేవ అవుతుంది అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.అయితే ధ్రువ్ రాఠీ చేసిన ఈ వ్యాఖ్యలపై గుల్ పనాగ్ తీవ్రంగా స్పందిస్తూ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇలాంటి ఆలోచన బాలేదు. మీకు ప్రధానమంత్రి నచ్చకపోవచ్చు, ప్రభుత్వంతో విభేదించవచ్చు, నిరసనలు తెలపవచ్చు, చర్చలు జరపవచ్చు అలాగే భిన్నంగా ఓటు కూడా వేయవచ్చు. అది ప్రజాస్వామ్యం. కానీ భారతదేశ ప్రధానమంత్రి కార్యాలయాన్ని, ఆ వ్యక్తిని, విదేశాలలో కాదని నా అభిప్రాయం.

# 'పెద్ది' ఐటెం సాంగ్ వెనుక 50 రోజుల కష్టం ఉంది : అనంత శ్రీరామ్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సన కలయికలో రాబోతున్న 'పెద్ది' చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. జూన్ 4న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న తరుణంలో, చిత్రబృందం ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా విడుదలైన ఈ సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లల్లో' ప్రోమో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. 'చీర.. చొక్కా.. చిక్కెడి పోవాలంటూ..' సాగే ఈ మాస్ లిరిక్స్ ముఖ్యంగా యువతను విపరీతంగా ఆకట్టుకు ంటున్నాయి .అయితే ఈ పాట వెనుక ఉన్న ఆసక్తికరమైన ప్రయాణాన్ని ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా మీడియాతో పంచుకున్నాడు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో తాను ఇప్పటివరకు సుమారు 30 పాటలు రాశానని, అయితే ఈ ఐటెం సాంగ్ కోసం చేసిన ప్రయోగం పూర్తిగా భిన్నమైనదని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా వచ్చే ఐటెం సాంగ్స్ తరహాలో కాకుండా, రెహమాన్ అద్భుతమైన కొత్త బాణీని అందించారని, ఆ ట్యూన్ వినడానికే తమకు ఐదు రోజులు పట్టిందని గుర్తుచేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకునే శైలిలో సాగే ఈ వినూత్నమైన పాటను పూర్తి చేయడానికి తనకు




ఏకంగా 50 రోజుల సమయం పట్టిందని అనంత శ్రీరామ్ వివరించారు.
ఇదే సినిమాలో ఇప్పటికే ఆకట్టుకున్న 'రైరా రారా' పాట గురించి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి గారి నుంచి వచ్చిన ప్రశంసను ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ పాట విన్న వెంటనే చిరంజీవి గారు స్వయంగా ఫోన్ చేసి, తన జీవిత తత్వాన్ని, ఆలోచనలను ఇప్పటి కాలానికి తగ్గట్టుగా అద్భుతంగా ఆవిష్కరించావంటూ కొనియాడారని, అది తన కెరీర్‌లోనే మర్చిపోలేని గొప్ప గౌరవమని ఆనందం వ్యక్తం చేశారు. కాగా, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ స్పెషల్ ఐటెం సాంగ్‌ను మే 23న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇందుకోసం భోపాల్‌లో ఒక భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేశారు. ఈ వేడుకలో మ్యూజిక్ లెజెండ్ ఏఆర్ రెహమాన్ స్వయంగా లైవ్ కాన్సర్ట్ నిర్వహించి, వేదికపైనే ఈ పాటను ప్రదర్శించనుండడం విశేషం.

# కోలీవుడ్‌లోకి జాన్వీ కపూర్ గ్రాండ్ ఎంట్రీ .. యువ హీరోతో జత కట్టడంపై భారీ బజ్!

బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్ ఇప్పుడు దక్షిణాది చిత్రసీమలో తన ప్రస్థానాన్ని మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దివంగత అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, ఇప్పటికే టాలీవుడ్‌లో దేవర, పెద్ది సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పుడు ఆమె తమిళ చిత్రసీమలోకి అడుగుపెట బోతున్నారనే వార్త సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.తాజా సమాచారం ప్రకారం, విలక్షణ నటుడు విక్రమ్ కుమారుడు, యువ హీరో ధృవ్ విక్రమ్ సరసన జాన్వీ నటించే అవకాశం ఉన్నట్లు కోలీవుడ్‌లో బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు స్టార్ కిడ్స్ తొలిసారి ఒకే చిత్రంలో జంటగా కనిపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరుగుతున్నాయి.ధ్రువ్ విక్రమ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన తదుపరి చిత్రాన్ని యువ దర్శకుడు గణేష్ కే బాబు



తెరకెక్కించనున్నట్లు సమాచారం. గతంలో యూత్‌కు బాగా కనెక్ట్ అయిన రొమాంటిక్ కథలతో ఆకట్టుకున్న దర్శకుడు, ఈసారి కూడా ప్రేమ, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలను కలిపిన ఒక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కథను నేటి యువతకు దగ్గరయ్యేలా రూపొందిస్తున్నారని, ఇందులో ప్రేమకథతో పాటు బలమైన భావోద్వేగ అంశాలు కూడా ఉండనున్నాయని టాక్ వినిపిస్తోంది. జాన్వీ గ్లామర్ ఇమేజ్‌తో పాటు ధ్రువ్ నటన శైలిని దృష్టిలో పెట్టుకుని కథను డిజైన్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది.అలాగే ఈ చిత్రానికి భారీ నిర్మాణ విలువలు ఉండనున్నాయని సమాచారం. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను గ్రాండ్ స్కేల్‌లో నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. విజువల్స్, మ్యూజిక్, టెక్నికల్ అంశాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను రూపొందించాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని టాక్.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ ఫైనలైజేషన్, లొకేషన్ ఎంపిక వంటి పనులు చివరి దశకు చేరుకున్నాయని సమాచారం. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా ఆసక్తికర అంశం ఏమిటంటే.. ఈ సినిమాను కేవలం తమిళ భాషకే పరిమితం చేయకుండా మల్టీ-లాంగ్వేజ్ విడుదల దిశగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేసే అవకాశాలను మేకర్స్ వర్గాలు చెబుతున్నాయి.

# పెద్ది నుండి స్పెషల్ సాంగ్ హెల్లల్లలో ప్రోమో విడుదల .. ఫ్యాన్స్ ఫుల్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం "హెల్లల్లలో" అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత



అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది.
భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో శివరాజ్ కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం ఇప్పుడు ప్రత్యేక గీతం వార్తతో మరింత చర్చనీయాంశంగా మారింది.

# 'రమణి కళ్యాణం' మూవీ రివ్యూ.. వైవిధ్యమైన పాత్రల చుట్టూ తిరిగే హృదయపూర్వక ప్రేమకథ!

విభిన్నమైన కథాంశాలతో వచ్చే చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడుతుంటారన్న సంగతి తెలిసిందే. ఆ కోవలోనే, 'నడవలేని ఒక అబ్బాయి, చూపులేని ఒక అమ్మాయి' మధ్య సాగే సరికొత్త ప్రేమకథతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'రమణి కళ్యాణం'. సూర్య వశిష్ఠ, దీప్శిక చంద్రన్ జంటగా నటించిన ఈ సినిమాను విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో క్రైట్స్ క్రియేటివ్స్ బ్యానర్‌పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి, శ్రీనాథ్ పసుపులేటి, సంజయ్ వెంపరాల సంయుక్తంగా నిర్మించారు. మే 22న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఒక రోజు ముందే ప్రత్యేక ప్రీమియర్ షోలు ప్రదర్శించారు. మరి ఈ సినిమా ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించిందో రివ్యూలో చూద్దాం...
కథసంజన (దీప్శిక) చిన్నతనంలోనే జరిగిన ఒక ప్రమాదంలో కంటిచూపు కోల్పోతుంది. అయినప్పటికీ, తానొక అంధురాలినని ఎక్కడా కుంగిపోకుండా, ఎంతో ఆత్మవిశ్వాసంతో



జీవిస్తుంటుంది. కిషోర్ (శ్రీనివాస రెడ్డి) నడుపుతున్న పబ్‌లో సింగర్‌గా, అలాగే ఒక ఎఫ్ఎమ్ రేడియోలో ఆర్జేగా పని చేస్తూ.. నలుగురు పిల్లలు, ఒక బామ్మతో కూడిన తన కుటుంబాన్ని పోషిస్తుంటుంది. మరోవైపు, కిషోర్ స్నేహితుడైన రాజ్ (సూర్య వసిష్ఠ) కాళు పడిపోయి వీల్ చైర్‌కే పరిమితమవుతాడు. తన గతాన్ని, ఆశయాలను తలుచుకుంటూ బాధపడే రాజ్ జీవితంలోకి సంజన ప్రవేశిస్తుంది. మొదట్లో చిన్న గొడవతో ప్రారంభమైన వీరి పరిచయం, ఆ తర్వాత ఒకరిపైకొకరికి ఉన్న గౌరవంతో ప్రేమగా మారుతుంది. సంజన అందించిన స్ఫూర్తితో రాజ్ తన జీవితాన్ని కొత్తగా ప్రారంభించాలనుకుంటాడు. వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కాలని నిర్ణయించుకున్న తరుణంలో కథ ఎలాంటి మలుపులు తిరిగింది? అసలు రాజ్ వీల్ చైర్‌కే ఎందుకు పరిమితమయ్యాడు? సంజనతో ఉన్న ఆ నలుగురు పిల్లలు ఎవరు? చివరికి వీరి కళ్యాణం జరిగిందా లేదా? అనేదే మిగతా కథ.
విశ్లేషణట్రైలర్, టీజర్లతోనే ఆసక్తి రేకెత్తించిన ఈ చిత్రం, వెండితెరపై కూడా అదే వైవిధ్యాన్ని చూపించే ప్రయత్నం చేసింది. సినిమా ప్రథమార్ధం అంతా ప్రధాన పాత్రల పరిచయం, వారి మధ్య చిగురించే ప్రేమ చుట్టూ క్యూట్‌గా సాగుతుంది. ఇంటర్వెల్ లో వచ్చే ఒక భావోద్వేగ సన్నివేశం ద్వితీయార్థంపై ఆసక్తిని పెంచుతుంది. ఇక సెకండ్ హాఫ్ పూర్తిగా ఎమోషనల్ డ్రామాగా సాగుతుంది. వీరి పెళ్లి జరుగుతుందా లేదా అనే ఉత్కంఠను దర్శకుడు బాగానే నిర్వహించారు. ప్రీ-క్లైమాక్స్ ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంది.

# కంగనా రనౌత్ సీక్రెట్ మ్యారేజ్ చేసుకుందా?.. మెడలో మంగళసూత్రం చూసి షాక్‌లో అభిమానులు..

బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి ఆమె సినిమా, రాజకీయ వ్యాఖ్యలు లేదా వివాదాల కారణంగా కాదు. ఒక చిన్న వీడియో క్లిప్ కారణంగా ఆమె పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి కంగనాకు సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతుండగా, అది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియోలో కంగనా తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి ఒక ప్రాంతం నుంచి బయటకు వస్తూ కనిపించింది. ఆమె ఎప్పటిలాగే సింపుల్‌గా, హుందాగా కనిపించినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం ఆమె మెడలో కనిపించిన నల్లపూసల గొలుసు, అంటే మంగళసూత్రం.సాధారణంగా హిందూ సంప్రదాయంలో వివాహిత మహిళలు ధరించే ఈ మంగళసూత్రం కంగనా మెడలో



కనిపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.కంగనా ఇప్పటివరకు తన పెళ్లికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అంతేకాకుండా గతంలో కూడా ఆమె తన వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా మంగళసూత్రంతో కనిపించడం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారితీసింది. వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ కావడంతో కామెంట్ల వరద మొదలైంది. "కంగనా ఎవరికీ చెప్పకుండా పెళ్లి చేసుకుందా?", "సీక్రెట్ వెడ్డింగ్ జరిగిపోయిందా?", "మెడలో ఉన్న మంగళసూత్రం వెనుక అసలు కారణం ఏమిటి?" అంటూ నెటిజన్లు వరుస ప్రశ్నలు వేస్తున్నారు. మరికొందరు మాత్రం ఇది ఏదైనా సినిమా షూటింగ్ కోసం లేదా ఫోటోషూట్‌లో భాగంగా ధరించి ఉండొచ్చని అభిప్రాయ పడుతున్నారు.సినీ ఇండస్ట్రీలో సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచడం కొత్త విషయం కాదు. చాలామంది నటీనటులు ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక్కసారిగా వివాహంకి సంబంధించిన వార్తలతో అభిమానులకు షాక్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీంతో కంగనా విషయంలో కూడా అలాంటిదే జరిగి ఉంటుందా అనే ఊహాగానాలు మొదల య్యాయి. అయితే ప్రస్తుతం ఈ వార్తలపై కంగనా రనౌత్ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. అందువల్ల సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా ఊహాగానాలుగానే భావించాలి. ఆమె మెడలో కనిపించిన మంగళసూత్రం నిజంగా వ్యక్తిగత జీవితానికి సంబంధించినదా, లేక ఏదైనా సినిమా లేదా ఇతర కారణమా అన్న విషయం అధికారిక స్పష్టత వచ్చే వరకు సస్పెన్స్‌గానే ఉంది.

# 'పురుష:' మూవీ రివ్యూ.. ఫ్యామిలీని నవ్వుల్లో ముంచెత్తిన 'త్రయం'!

ఈ వారం పెద్ద సినిమాలేవి లేకపోవడంతో చిన్న సినిమాలే బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తున్నాయి. అయితే ఈ వారం వచ్చిన చిన్న సినిమాలలో ఒకటి 'పురుష:'. కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల సరస్వతి సమర్పణలో బత్తుల కోటేశ్వరరావు నిర్మించిన ఈ సినిమా ద్వారా పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. వీరు వులవల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్ ముఖ్య పాత్రలు పోషించారు. మే 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఎలా ఉందో రివ్యూలో చూద్దాం.కథ:గోవింద్ (పవన్ కళ్యాణ్), శ్రీను (కసిరెడ్డి), సత్తి బాబు (సప్తగిరి), క్రియేటివ్ కిస్సు అలియాస్ కిషోర్ (వెన్నెల కిషోర్) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. ఇందులో గోవింద్ ఒక సైకాలజిస్ట్. ఇతరుల భార్యాభర్తల సమస్యలను పరిష్కరిస్తూ, వారికి కౌన్సిలింగ్ ఇచ్చే గోవింద్‌కే స్వయంగా విడాకుల పరిస్థితి ఎదురవుతుంది. అతని భార్య కమల (రాయంచ) అతన్ని విడిచిపెట్టాలని నిర్ణయించుకుంటుంది. మరోవైపు శ్రీను భార్య గీత (విషిక), సత్తి బాబు భార్య లక్ష్మీ (హాసిని సుధీర్) కూడా పెళ్లైన ఏడాదికే తమ భర్తలకు విడాకులు ఇవ్వాలని కోర్టు మెట్లెక్కుతారు. అసలు ఈ మూడు జంటల మధ్య తలెత్తిన మనస్పర్థలు ఏంటి? ఎంతో ఇష్టపడి



పెళ్లి చేసుకున్న భార్యలు ఎందుకు విడాకులు కోరుకుంటారు? ఈ ముగ్గురి స్నేహితుడైన క్రియేటివ్ కిస్సు పాత్ర ఈ గొడవలకు ఎలా కారణమైంది? చివరికి ఈ జంటలు తమ సమస్యలను అధిగమించి ఎలా ఒకటయ్యాయి? అన్నదే ఈ సినిమా కథ.విశ్లేషణ:భార్యాభర్తల మధ్య వచ్చే గిల్లికజ్జాలు, అపార్థాల చుట్టూ సాగే కుటుంబ కథా చిత్రాలు ఎవర్ గ్రీన్ కాన్సెప్ట్. దర్శకుడు వీరు వులవల ఈ పాత కాన్సెప్ట్‌కే ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టుగా చక్కని ఎంటర్‌టైన్‌మెంట్‌ను జోడించి ఈ సినిమాను రూపొందించారు. సినిమా ప్రారంభంలో మూడు జంటల పరిచయం, వారి మధ్య ఉన్న దూరాన్ని చూపించిన తీరు బాగుంది. కోర్టు వాయిదాలు, జడ్జ్ ముందు ఒక్కొక్కరి ఫ్లాష్‌బ్యాక్ ఓపెన్ కావడం వంటి సీన్లు ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా ప్రీ-ఇంటర్వెల్ నుంచి వచ్చే వెన్నెల కిషోర్ ఎపిసోడ్ థియేటర్లలో నవ్వుల పూలు పూయిస్తుంది. ఓ చక్కని ఎమోషనల్ టచ్‌తో ఇంటర్వెల్ బ్యాంగ్ పడుతుంది. ద్వితీయార్థంలో హీరో తొలిప్రేమ, రోజితో సాగే లవ్ ట్రాక్ వింటేజ్ మూడ్‌ను గుర్తుకు తెస్తుంది. కసిరెడ్డి జంపింగ్ డైలాగ్స్ ప్రతీ చోటా పేలాయి. 'హౌస్ హస్బెండ్' కాన్సెప్ట్ చుట్టూ పమ్మి సాయి పాత్రతో డిజైన్ చేసిన ఎపిసోడ్స్ ఆద్యంతం నవ్విస్తాయి. ప్రీ-క్లైమాక్స్, క్లైమాక్స్‌లలో వచ్చే చిన్న ట్విస్ట్, భార్యాభర్తల బంధం గురించి చెప్పిన తీరు హృదయాన్ని హత్తుకుంటుంది.
నటీనటుల ప్రతిభ:హీరోగా పవన్ కళ్యాణ్‌కు ఇది మొదటి సినిమా అయినప్పటికీ, ఎక్కడా బెరుకు లేకుండా చక్కగా మేనేజ్ చేశాడు. యాక్షన్, డ్యాన్స్, లవ్ సీన్స్‌లో మెప్పించాడు. నటన పరంగా అక్కడక్కడా కొంత అనుభవరాహిత్యం కనిపించినా, తొలి చిత్రంతోనే మంచి మార్కులు కొట్టేశాడు. సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ జోడి సినిమా ఆద్యంతం తమ కామెడీ టైమింగ్‌తో నవ్వించారు. వెన్నెల కిషోర్ ఎపిసోడ్ ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. రాజీవ్ కనకాల, వీటీవీ గణేష్, అనంత శ్రీరామ్, పమ్మి సాయి తమ పరిధి మేరకు చక్కగా నటించి మెప్పించారు. హీరోయిన్లుగా నటించిన రాయంచ, విషిక, హాసిని తమ పాత్రలకు న్యాయం చేశారు.సాంకేతిక వర్గం:సాంకేతికంగా సినిమా క్వాలిటీగా ఉంది.

# ఓటీటీలోకి మమ్ముట్టి, మోహన్‌లాల్ 'పేట్రియాట్'.. స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?




మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర కథానాయకులు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పేట్రియాట్' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో పొలిటికల్ అండ్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకటుకుంది. ఈ క్రమంలోనే థియేటర్లలో విడుదలైన కొన్ని వారాలకే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 (జుజు5) ఈ చిత్రం యొక్క డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా.. జూన్ 5 నుంచి ఈ సినిమాను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీ5 వెల్లడించింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది.మమ్ముట్టి, మోహన్‌లాల్ చాలా కాలం తర్వాత స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన విలన్ పాత్రలో నటించారు. నయనతార, కుంచాకో బోబన్, రేవతి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. నేషనల్ సెక్యూరిటీ, ప్రభుత్వ నిఘా నెట్‌వర్క్ మరియు అంతర్జాతీయ కుట్రల చుట్టూ సాగే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను థియేటర్లలో మిస్ అయిన వారు జూన్ 5 నుండి జీ5లో వీక్షించవచ్చు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla,
Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO : TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567